ANDHRA BHOOMI Phones: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

ఆంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం ** Regd A-309

BHARAT BRAND
DDT
Phenyle, Essence of Phenyle & White Phenyle
Manufactured by
BHARAT CHEMICAL & DRUG HOUSE
Nayapul, State Talkies Road, Hyderabad-2 A. P.

Deputy Dept. of Info Public Rel. Govt. of Andhra HYDERABAD 111471

సంపుటి 6 ; సంచిక 250 ★ సికిందరాబాద్ 14-6-1966 మంగళవారం ★ 4 పేజీలు: 8 పైసలు

బొంబాయివద్ద రెండు ఎలక్ట్రిక్ రైళ్ళు ఢీకొనగా 60మంది మృతి

200 మంటకి పైగా గాయాలు: ముందు పెట్టెలు పూర్తిగా ధ్వంసం

బొంబాయి, జూన్ 13 (యు ఎన్. ఐ, పి టి ఐ)

బొంబాయి ఉత్తరప్రాంతంలోని మాతుంగా స్టేషన్ సమీపాన ఎదురెదురుగా వస్తున్న రెండు సబర్బన్ రైళ్ళు ఢీకొన్న ఫలితంగా 60 మంది మరణించారు. మరి 200 మందికిపైగా గాయపడ్డారు.

ప్రమాదం జరుగగానే 52 మంది అక్కడికక్కడే మరణించారని రైల్వే అధికారులు చెప్పారు. గాయాలు తగిలినవారిని స్థానిక ఆసుపత్రులలో చేర్చారు.

స్వల్పగాయాలు తగిలిన 66 మందికి ప్రథమచికిత్సచేసి విడుదల చేశారు. 135 మంది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు. వారిలో 16 మంది పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

ప్రమాదంలో మరణించిన వారిలో ఎక్కువమంది స్త్రీలు నేటి రాత్రి వరకు కొంతమందిని మృతదేహాలను మాత్రమే గుర్తించారు.

ప్రమాదానికి గురియైన ఒకరైలు దక్షిణదిశగా విక్టోరియా టెర్మినస్‌కు, రెండవ రైలు ఉత్తర దిశగా థాణాకు వెళ్తున్నాయి. థాణాకువెళ్తున్న సబర్బన్ రైలుపట్టాలు మారుతుండగా నేటి ఉదయం 6 గంటల 51 నిమిషాలకు ఈ దుర్ఘటన జరిగినది.

మోటార్ మెన్ క్యాబిన్లతో సహా రెండు రైళ్ళ మొదటిపెట్టెలు పూర్తిగా ధ్వంసమైనాయి. వాటికిఒకరూపురేఖా లేకుండా పోయింది అయితే అదృష్టవశాత్తు పెట్టెలు కూలిపోయిన వైపు కాక మరొక వైపునకు పడిపోయినందువల్ల మోటార్ మెన్ [రెండురైళ్ళడ్రయివర్లు మాత్రం ఎట్టిహానికి గురికాకుండా తప్పించుకున్నారు.

రెండురైళ్ళలోని మొదటి పెట్టెలూ స్త్రీలకు ప్రత్యేకించినవి

రెండు రైళ్ళలోని రెండుపెట్టెలూ పట్టాలు తప్పిపోయాయి. థాణారైలు వెనుక పెట్టెలకూ, ముందు పెట్టెలకూ సంబంధం తెగిపోయింది

విక్టోరియా టెర్మినస్‌కు వెడుతున్న రైలు మోటార్ మన్ క్యాబిన్ థాణా రైలు మొదటిపెట్టెతో ఢీకొని దానిలోకి దూసుకుపోయింది. అస్త్రీల పెట్టెలు తునాతునకలై పోయినట్టు చూసినవారు చెప్పారు.

హృదయం విదారక దృశ్యం

తునాతునకలై పడిపోయిన దేహాలు, తెగిపోయిన అవయవాలు చెలాచెదరుగా పడిఉన్న ఆ ప్రమాదస్థలి దృశ్యం హృదయ విదారకంగా ఉన్నది.

అగ్నిమాపక దళం వారు హోమ్ గార్డులూ హుటాహుటిన ప్రమాదస్థలికి వెళ్లి థాణా రైలుపెట్టెకింద పడిఉన్న కొంతమందిని బయటకు తీసారు. [ప్రమాదస్థలికి ఎదురుగా ఉన్న రైల్వే వర్క్‌షాప్ కార్మికులూ, ఐ.ఎన్.యస్. అత్యాయికి చెందిన వారూ గాయపడిన వారిని తరలించడంలో మృతులనుదినివారి దేహాలను పెట్టితియడంలోనూ తోడ్పడ్డారు.

ప్రమాద కారణాల దర్యాప్తు

రైల్వేలో భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన కమిషనర్ ఈ ప్రమాద కారణాలపై దర్యాప్తు జరుపుతారని సెంట్రల్ రైల్వేవారు ఒక పత్రికా ప్రకటన చేసారు.

ప్రమాదానికి గురియైన వారికి సహాయం

ఈ ప్రమాదానికి గురియైన వారికి పరిహారంగా సహాయం చెయ్యనున్నట్లు సెంట్రల్ రైల్వే అధికారులు ప్రకటించారు.

ప్రమాదంలో మరణించిన వారికి ఒక్కొక్కరికి 500 రూపాయలు, గాయపడిన వారికి 300 రూపాయలు పరిహారంగా సహాయ రూపంలో చెల్లిస్తారు. మరణించినవారి విషయంలో ఆత్మబంధువులకు ఈ సొమ్ము అందజేస్తారు.

ప్రమాదంలో గాయపడిన వారికి సహాయంగా బొంబాయి మేయర్ నిధినుండి 2500 రూపాయలు సహాయం ప్రకటించారు.

ప్రమాదానికి కారణం తెలియడంలేదు. ఐతే యంత్రాలు సరిగ్గా పనిచేయకపోవడం కారణమై ఉండవచ్చునని మధ్య రైల్వే జనరల్ మానేజర్ అన్నారు. సుమారు 245000 రూపాయల విలువగల రైల్వే ఆస్తి నష్టమైనదని అంచనా వేసారు

చవాన్ ప్రభృతులు ప్రమాదస్థలి సందర్శన

ఈ ప్రమాదవార్త తెలియగానే రక్షణ మంత్రి (శ్రీ) వై. బి. చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి (శ్రీ) వి. పి. నాయక్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ (శ్రీ) రతన్‌లాల్ ప్రభృతులు ప్రమాదస్థలిని సందర్శించారు

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, ఈ ప్రమాదంపట్ల సంతాపం ప్రకటిస్తూ రాష్ట్రపతి జాకీర్ హుసేన్ మహారాష్ట్ర గవర్నర్‌కు సందేశం పంపారు.

ప్రమాదానికి గురియైనవారి కుటుం

(మిగతా 4వ పేజీలో)

త్వరలో కమ్యూనిస్టుల మధ్య విభేదాలకు స్వస్తి

మీరట్‌సభలో హిరేన్ ముఖర్జి ఆశాభావం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 13

అతివాద, మితవాద కమ్యూనిస్టుల మధ్య అభిప్రాయభేదాలు సమసిపోగల అవకాశమున్నదని కాంగ్రెస్‌లో సమావేశమవుతున్న ఉపఎన్నికల్లో కలిసి ఈవాడు దేశ సమస్యలకు పరిష్కారం కూడా కనుగొనగలమని లోక్‌సభలో సోషలిస్టు నాయకుడు (శ్రీ) హిరేన్ ముఖర్జి చెప్పడమైనది.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఆంధ్ర పాలకుడు పరిషత్తు హాలులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ తమ పార్టీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజలకు సమాయత్త పరచగలదని (శ్రీ) ముఖర్జీ ప్రకటించారు.

కాంగ్రెస్ పోషణలోని పాలించాలని అయన తన స్థిరాభిప్రాయాన్ని ప్రకటించారు.

ప్రజలకు ప్రభుత్వ దృక్పథం మారాలని, దూరాలని చెబుతూ ప్రజల [illegible] పరిష్కారానికు చేరడం ఈ [illegible] ప్రత్యేకత అని (శ్రీ) ముఖర్జీ అన్నారు.

ఆహారరంగంలో దేశాన్ని స్వయం స్వావలంబం చేయకుండా పి.యల్ 480 పథకంపై నిర్భరత్వాన్ని కాపాడి [illegible] ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని ప్రభుత్వానికి అసలే లేదని నేటికాలమున్నదని అయన అన్నారు

పి. యల్. 480 ఆహార పథకాలకు [illegible] రాజకీయాలు విపరీతమని [illegible] నిజంగానే కొత్తార్థమవేది

(మిగతా 4వ పేజీలో)

ప్రమాదానికి గురియైనవారి కుటుంబాలకు సహాయం

ధరల అదుపుదలకై జిల్లా అధికారులకు ప్రభుత్వ ఆదేశాలు

న్యూఢిల్లీ, జూన్ 13 (పి. టి. ఐ)

ధరలు విపరీతంగా పెరగకుండా అదుపులో ఉంచడానికిగాను అధికారాలకు సర్వ పరుతైన ఆక్రమ నిల్వదారులపై కఠిన అత్యవసర వస్తువుల చట్టంక్రింద ఇందుకు సంబంధించిన ఇతర శాసనాల క్రింద చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జిల్లాలోని అధికారులకు ఉత్తర్వులు పంపించినది.

రూపాయి విలువ తగ్గించడంవల్ల దేశంలో ముఖ్యావసర వస్తువుల ధరలు పెరుగకుండా ప్రభుత్వం గైకొన్న చర్యలను గూర్చి వివరిస్తూ ఆర్థిక మంత్రి (శ్రీ) సచీంద్రచౌదరి, దిగుమతి చేసుకున్న ఆహార ధాన్యాలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని చెప్పారు.

కేంద్రంలో ఒక పౌర సరఫరాల కమిషనర్ ను నియమించారు.

రూపాయి విలువ తగ్గించువల్ల అశించిన పత్రికలకు సాధించడానికి ధరలు అదుపులో పెట్టడానికి ప్రభుత్వం గైకొన్న ఇతర చర్యలనుగూర్చి పక్షం రోజులలో తెలియచేయగలనని రాజధానిలోఉన్న పార్లమెంట్ సభ్యులకు (కాంగ్రెస్) ఆర్థిక మంత్రి (శ్రీ) చౌదరి అన్నారు.

రూపాయివిలువ తగ్గిస్తూ ప్రభుత్వం ప్రకటించిన తరువాత దేశంలో తయారయ్యే వస్తువుల ధరలుకూడా అనవరంగా పెంచివేస్తున్నారని. హోల్సేల్ సభ్యులు ఫిర్యాదుచేసారు. ధరలు గట్టిగా అదుపులో పెట్టడానికి అవసరమైన కఠినచర్యలుకూడా గైకొనాలని వారన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో ముఖ్యావసర వస్తువుల సరఫరా పరిస్థితిని సమీక్షిస్తూఉండడానికై కేంద్రంలో ఒక "కంట్రోల్ రూమ్" ను ఏర్పాటు చేసినట్టు ఆర్థికమంత్రి చెప్పారు.

రూపాయివిలువ తగ్గించువల్ల ఉత్పన్నమౌతున్న పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలనుగూర్చి సూచించడానికై ప్రతిరోజు ఉదయం ముగ్గురు మంత్రులు కార్యదర్శులు సమావేశమౌతున్నారని కూడా ఆయన చెప్పారు.

తాము ఉత్పత్తి చేసిన వస్తువుల ధరలను రూపాయివిలువ తగ్గించువల్ల పెంచకుండా ఉంటేట్టు చూడవలసినదిగా కొన్ని పరిశ్రమల యజమానులను కోరడం జరిగినది.

అధిక లాభాలు సొందడానికే కేవలం ధరలు పెంచకుండా నిరోధించడానికి ప్రస్తుతం అమలులోఉన్న చట్టాలు, కాపాలాలు చాలునని (శ్రీ) చౌదరి అన్నారు.

రూపాయి విలువ తగ్గించడం తప్ప గత్యంతరంలేని పరిస్థితి ఏర్పడినదని అయన అన్నారు. తనకు పూర్వం ఆర్థిక మంత్రులుగా ఉన్నవారు అవలంబించిన ఎగుమతి దిగుమతుల విధానాలు జాతీయ రక్షణ మొత్తాల పథకాలు ఇవి పరిస్థితికి దారి తీశాయని చానికితోడు. విదేశాలలో పది గ్రాములు 65 రూపాయలు అమ్మే బంగారం దేశంలో 135 రూపాయలు అమ్మబడడం దొంగరాటాలుగా దేశంలోకి వచ్చిన బంగారానికి ధిక్క రేటుకు పరుగు చెల్లించడంలో దేశంలో రూపాయి కొనుగోలు శక్తి పడిపోయిందని (శ్రీ) చౌదరి వివరించారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సమావేశ సమాప్తి

తెనాలి జూన్ 13 [పి.టి.ఐ] అతివాద కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సమావేశం ఆరురోజులపాటు సాగి నిన్న ఉదయం పరిసమాప్తి చెందినది కేంద్రకమిటీ సమావేశాలు రేపటినే ప్రారంభమైనాయి. ఈ సమావేశాలు 7రోజులపాటు కొనసాగుతాయి.

పార్టీ ప్రధాన కార్యదర్శి (శ్రీ) పి. సుందరయ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అగ్రజాయకులంతా జైళ్ళలో వున్నకాలంలో పార్టీని చక్కగా నడిపిన కార్యకర్తలను అభినందించారు.

(శ్రీ) పరుచూరి (శ్రీ) అబ్దుల్ హాలీ పాల్గొన్నారనాలపట్ల సంతాపం ప్రకటించారు.

అనేక అందోళనలలో అసువులు బాసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు.

పిస్టర్ పంమటన అలియాస్ బాలాగ్ కాల్పులను గురుచేస్తున్నదని తీర్మానంలో పేర్కొన్నారు.

ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో వచ్చేఏడాది ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, జూన్ 13 (పి టి ఐ)

హైదరాబాదులో ఎందుకోట్ల అద్దులో నిర్మిస్తున్న ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ వచ్చే సంవత్సరాంతంలోగా ఉత్పత్తి ప్రారంభించగలదని కేంద్ర ఇంజనీరింగ్ పరిశ్రమల మంత్రి (శ్రీ) ఎ. ఎమ్. థామస్ నేడు ఇక్కడ పత్రికాగోష్ఠిలో తెలియజేసారు.

'మిగ్'కు కావలసిన పరికరాలు ఉత్పత్తి కేంద్రంగా ఇప్పుడీ ఫ్యాక్టరీ రూపొందుతున్నది. ఈయేడాది అఖరులోగా యంత్ర విభాగాలనుకూర్చే కార్యక్రమం ప్రారంభమౌతుందనియయన చెప్పారు. నిర్మాణం పూర్తయ్యాక ఈ కర్మాగారం యేటా ఆరుకోట్ల ఖరీదుగలవే పరికరాలను ఉత్పత్తిచేసేదని, "మిగ్‌లకు" కావలసిన ఎలక్ట్రానిక్ పరికరాలను నిర్మించడానికి మాత్రమే మొదట దీనిని కేటాయించినప్పటికీ ప్రభుత్వ రంగంలోని రెండవ ఎలక్ట్రానిక్స్ కర్మాగారంగా దీనిని అభివృద్ధిచేయాలని సంకల్పించినట్టు మంత్రి వివరించారు.

రాష్ట్రపతి పాలనపై ప్రభుత్వమే నిర్ణయం గైకొనాలని తీర్మానం

పంజాబ్ సమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, జూన్ 13 (పి.టి.ఐ)

ప్రస్తుతపంజాబ్ రాష్ట్రాన్ని పంజాబ్ హర్యానా రాష్ట్రాలుగా విభజించడానికి ముందు రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటు చేయడమా, మానడమా అన్న విషయంపై నిర్ణయాన్ని ప్రభుత్వానికి వదలివెయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నేడు నిర్ణయించింది.

సుమారు గంటపేపు బోర్డు ఈవిషయాన్ని గురించి చర్చించింది.

కచ్చితంగా ఒక నిర్ణయం గైకొనడానికిముందురాష్ట్రపతిపాలనవర్పాటు చేయడంవల్ల కలిగేఫలితాలు పరిణామాలనుగురించి తున్నంగాపరిశీలించవలసి ఉంటుందని బోర్డులోసభ్యుడుగాగలప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వెళ్ళేరు రాష్ట్రాల అవతరణకు ముందు ఉభయప్రాంతాల అసెంబ్లీలను రద్దుచేయకుండా అట్లాగే కొనసాగించాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. అయితే రాజ్యాంగ బద్ధమైన పరిపాలన రద్దుఅయిన కాలంలో సమావేశాలు జరుపకుండా అసెంబ్లీలను కొనసాగించవచ్చునా అన్న అంశాన్ని ఇంకా పరిశీలించవలసి వున్నది.

ప్రభుత్వం శాసన సంబంధమైన అన్ని అంశాలనూ సాకల్యంగా పరిశీలించి రాష్ట్రపరిపాలన ఏర్పాటు చేయడమా మానడమా అన్నవిషయంపై నిర్ణయం గైకొంటుంది.

ఉభయ రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ కమిటీల పునర్నిర్మాణం విషయంలో పార్లమెంటరీ బోర్డు కాంగ్రెస్ అధ్యక్షునికి అధికారమిస్తూ కాకాకాలికి కార్యవర్గాలను అధ్యక్షుడు నియమించాలా లేక ఎన్నికలు జరిపించాలా అన్న విషయం కాంగ్రెస్ అధ్యక్షుడే నిర్ణయించాలని అభిప్రాయపడింది.

పంజాబీ సూబాకు చెందిన కొందరు మంత్రులు పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. వీరు ముఖ్యమంత్రి (శ్రీ) రామ్‌కిషన్ అధ్యక్షతన సమావేశమై కేంద్ర సాయకులవద్దకు రాయబారం వెళ్ళడానికి నిశ్చయించుకున్నారు. ఈ సమావేశానికి పంజాబీ ప్రాంతానికి చెందిన 6 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు కూడా హాజరైనారు

ముఖ్యమంత్రి (శ్రీ) రామ్‌కిషన్ కేంద్ర హోమ్ మంత్రి (శ్రీ) జి. యల్ నందాతో టెలిఫోన్లో మాట్లాడి పంజాబ్ మంత్రుల అభిప్రాయాలను తెలియజేసారు. ఆ తరువాత ముఖ్యమంత్రి పంజాబీ ప్రాంతం మంత్రులు ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

తూర్పుపాకిస్తాన్ నుండి మిజోవిద్రోహులప్రవేశం

షిల్లాంగ్, జూన్ 13 (పి.టి.ఐ)

తూర్పుపాకిస్తాన్‌లోని చిటగాంగ్ పర్వత ప్రాంతాలగుండా పాయుధులైన మిజోవిద్రోహులు అస్సాంలోని మిజో హిల్స్ జిల్లాలో ప్రవేశిస్తున్నట్టు ఇక్కడికి చేరిన అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

షిల్లాంగ్‌లోని అధికారవర్గాలవారు ఈ వార్తలను ధృవపరచడమూలేదు. ఖండించడమూలేదు.

తిరుగుబాటుదారులుదొంగరాటుగా వచ్చి దాడులుజరిపి పారిపోతున్నారనీ, వచ్చినప్రాంతాలలో అరాచకాలు పాగిస్తున్నారనీ వార్తలు వస్తున్నాయి.

బాగ్దామ్ ప్రాంతంలో పాక్ గుర్తులు కలిగిన ఆయుధసామగ్రి

శ్రీనగర్, జూన్ 13 (పి.టి.ఐ)

బాగ్దామ్ ప్రాంతంలో పాకిస్తానీ గుర్తులుకలిగిన ఆయుధాలు మందుల గనిని కాశ్మీర్ పోలీసులకనుగొన్నారు

బాగ్దామ్ ఇక్కడికి కొమ్మిది మైళ్ళ దూరంలో ఉన్నది.

గత రెండు వారాలలోమా ఇలా మందుగని బైటపడటం ఇది రెండవ పర్యాయం లోగడ పోలాలోకొన్ని రైఫిళ్ళు. పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రి పోలీసుల స్వాధీనమైనవి

పశ్చిమ జర్మనీ నుండి ఫ్రెంచి వైమానిక దళాల ఉపసంహరణ

బాన్, జూన్ 13 (రాయిటర్)

పశ్చిమ జర్మనీలోని తన వైమానిక దళాలను ఫ్రాన్స్, ఉపసంహరించుకొంటున్నట్టు విదేశాంగ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వెల్లడించారు.

కౌన్సిల్ కుఅభ్యర్థులనునిర్ణయించే అధికారంకాంగ్రెస్ కుఅప్పగింత

బ్రహ్మానందరెడ్డి, సుబ్బారెడ్డి విభేదాలదృష్ట్యా కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 13

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని 11 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే అధికారాన్ని పార్లమెంటరీబోర్డు నేడు కాంగ్రెస్ అధ్యక్షుడు (శ్రీ) కామరాజ్‌కు అప్పగించింది

(శ్రీయుతులు వెంకటరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సుబ్బారెడ్డిలో సంప్రతించి కౌన్సిల్ అభ్యర్థుల జాబితాను (శ్రీ) కామరాజ్ రేపు తుది రూపం ఇస్తారని తెలుస్తున్నది.

దక్షిణ రాష్ట్రాల రాజకీయాలు తమకు అంతగా తెలియవని. అందువల్ల యీ విషయాన్ని కామరాజ్ నిర్ణయానికి వదలివేయాలని ప్రధాని ఇందిరాగాంధీతో సహా పలువురు సూచించినట్టు తెలుస్తున్నది

నామినేషన్లు దాఖలు చేయడానికి అఖరు తేది జూన్ 16. 11 స్థానాలలో 7 స్థానాలు గెలుచుకోవచ్చునని కాంగ్రెస్ పార్టీ అశిస్తున్నది

ఈ 7 స్థానాలకు అభ్యర్థుల్ని నిర్ణయించే విషయంలో రాష్ట్ర కాంగ్రెసులోని ఇరువర్గాల మధ్య ఘర్షణ నిర్వహించడమే కాకుండా ఇరువర్గాలవారు రెండు వర్గాలవారు రెండువేర్వేరు జాబితాలు సమర్పించారు ముఖ్యమంత్రి (శ్రీ) బ్రహ్మానందరెడ్డి వ్యవసాయమంత్రి (శ్రీ) ఏ. సి. సుబ్బారెడ్డి తమతమ అభ్యర్థులకు కాంగ్రెసు అధ్యక్షుని ఆమోదం సంపాదించడానికి ఢిల్లీ చేరుకున్నారు.

మైసూర్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ద్వాత్రాదీ స్థానాలకు [illegible] నిర్వహించడానికి పార్లమెంటరీబోర్డు (శ్రీ) వి. ఎస్. హిరేనుని ఎన్నిక చేసింది.

నేడే జెనీవాలో నిరాయుధీకరణ సభ తిరిగి ప్రారంభం

జనీవా, జూన్ 13 (ఎ. ఎఫ్. పి)

పోలియట్ ప్రతినిధి అలెక్సిరోపీచిన్ మంగళవారంనాడు తిరిగి ప్రారంభమయ్యే నిరాయుధీకరణ సమావేశంలో పాల్గొనడానికి నిన్నటి రోజున ఇక్కడికి వచ్చారు. అణ్వస్త్ర నిరాయుధీకరణపై పశ్చిమ దేశాలు ఏవైనా కొత్త ప్రతిపాదనలు చేస్తాయేమోనని తనప్రభుత్వం ఎదురు చూస్తూందని ఆయన చెప్పారు

భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలనిషేధాన్ని గురించి గాని లేక అణ్వస్త్రాల వ్యాప్తిని నిరోధించడాని గురించిగాని పశ్చిమ దేశాలు ప్రతిపాదనలకై సోవియట్ యూనియన్ నిరీక్షిస్తూందని ఆయన అన్నారు.

ఢాకాపు ఒక వేల రోజుల తరువాత నిరాయుధీకరణ సమావేశం మంగళవారంనాడు తిరిగి ప్రారంభమౌతుంది

చైనాలో తిరుగుబాటు జరిగే అవకాశం

పార్టీ పత్రిక 'రెడ్ ఫ్లాగ్' హెచ్చరిక

పెకింగ్, జూన్ 13 (రాయిటర్)

చైనాలో ప్రస్తుతం ప్రజాళోద్యమం భారీయెత్తున సాగుతున్నదని, అది జీవన్మరణ పోరాటంగా పరిణమించినదని, అయితే విప్లవద్రోహులు తిరుగుబాటు జరిపే ప్రమాదం ఉన్నదని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'రెడ్ ఫ్లాగ్' హెచ్చరించింది.

భూస్వాములు అభివృద్ధి నిరోధక భూస్వామ్య వర్గానికి ఇప్పటికీ బాగా బలం ఉన్నదనీ. విద్రోహ చర్యల ద్వారా తిరిగి తాను అధికారాన్ని హస్తగతం చేసుకోవచ్చని వారు ఇంకా కలలు కంటూనే ఉన్నారనీ ఆ పత్రిక వ్రాసింది

పెట్టుబడిదారి వ్యవస్థ పునరుద్ధరణకు యత్నించే ప్రమాదం ఉన్నదని ఆ పత్రిక హెచ్చరించింది

లారీప్రమాదంలోపోలీసు కాన్‌స్టేబుల్ మృతి

హైదరాబాద్, జూన్ 13 ఎ.ఎస్ ఎస్

ఈ ఈ పాయంత్రం ఉప్పల్ కు వెళుతున్న ఒక లారీ ఫుట్ బోర్డుపై ప్రయాణంచేసిన ఒక పోలీసు కాన్‌స్టేబుల్ మరొక లారీ వచ్చి ఢీకొనడంవల్ల అతను మృతిచెందాడు. ఈ రెండు లారీలమధ్య అతను నలిగిపోయినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రం సమస్యలపై ఇందిరాగాంధీతో ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 13 (పి టి ఐ)

ఆంధ్రప్రదేశ్‌లో కరువు పరిస్థితులను గురించి అభివృద్ధి సమస్యలను గురించి ముఖ్యమంత్రి (శ్రీ) బ్రహ్మానందరెడ్డి నేడు ప్రధాని (శ్రీమతి) ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

కేంద్ర హోమ్ మంత్రి (శ్రీ) యల్ నందాతో కూడా (శ్రీ) బ్రహ్మానందరెడ్డి నేడు చర్చలు జరిపారు.

జూన్ 28 మంది మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని కార్యక్రమాన్ని గురించికూడా ముఖ్యమంత్రి చర్చించారు.

కేంద్రానికి లోగడ బాగ్దానం చేసిన మేరకు రెండున్నర లక్షల టన్నుల బియ్యాన్ని రాష్ట్రం సరఫరా చేయగలదని ముఖ్యమంత్రి (బ్రహ్మానందరెడ్డి) ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి చెప్పారు. రాష్ట్ర ప్రజలకు కొందరికి బియ్యం బదులు మైదాపిండిని ఇస్తున్నందువల్ల బియ్యం కొంత మిగిల్చి కేంద్రానికి ఇవ్వగలమని అయన [illegible] ఆంధ్రప్రదేశ్ ఇదివరకే [illegible] వేల టన్నుల బియ్యం రవాణా చేసింది. 80 వేల టన్నులకు ఇంకా సరఫరాలో చేయవలసి ఉన్నది.

కలకత్తాలోని అమెరికా కార్యాలయంవద్ద బౌద్ధ భిక్షువుల నిరాహార దీక్ష

కలకత్తా జూన్ 13 (పి టి ఐ)

బీహార్‌లోని నలందా అధ్యయన కేంద్రంలో విద్యార్థ్యాయంచేస్తున్న ఇద్దరు బౌద్ధభిక్షువులు రేపు ఉదయంనుండి కలకత్తాలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరాహారదీక్ష సాగిస్తారు.

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా విధానానికి వ్యతిరేకంగా వీరు నిరాహార దీక్షకు పూనుకొన్నారు.

హ్యూపట్టణానికి సైగాన్ నుండి అదనపు పోలీసు బలగం

హ్యూ, దక్షిణవియత్నామ్ జూన్ 13 (రాయిటర్)

హ్యూ పట్టణంలో తిరుగుబాటుదారులను అదుపులోకి తీసుకురావడానికిగాను దక్షిణ వియత్నామ్ ప్రభుత్వం అదనపు [illegible] పంపించింది ప్రత్యేక శిక్షణపొందిన ఈ పోలీసులు సాయుధులై విమానంలో హ్యూ పట్టణం చేరుకున్నారు.

జూలై మూడవవారంలో ఇందిరాగాంధీ రష్యా సందర్శన

న్యూఢిల్లీ, జూన్ 13 (పి.టి.ఐ)

జూలైనెల మూడవ వారంలో ప్రధాని (శ్రీమతి) ఇందిరాగాంధీ మాస్కో సందర్శించవచ్చు

ఢాకాలాంటి కేంద్రమే రష్యా ప్రధాని కోసిగిన్ సోవియట్ యూనియన్ సందర్శించవలసిందిగా (శ్రీమతి) ఇందిరాగాంధీని ఆహ్వానించారు.

రెండు మూడు రోజులలో ఇందుకు సంబంధించిన అధికార ప్రకటన వెలువడవచ్చు.

సిల్చార్, కరీంగంజ్ పట్టణాలు జలమయం

అస్సామ్‌లో వరదల బీభత్సం

షిల్లాంగ్, జూన్ 13 (పి టి ఐ)

అస్సామ్‌లోని కాచార్ జిల్లాకు చెందిన కరీమ్‌గంజ్, సిల్చార్ పట్టణాలు వరదల వల్ల జలమయమైనాయి.

జిల్లా కేంద్రమైన సిల్చార్ పట్టణంలో సగభాగం పూర్తిగా జలమయమైనట్టు ప్రభుత్వ వార్త తెలుపుతున్నది. పట్టణవాసులు సుమారు 7 వేలమంది 12 శిబిరాలలో తలదాచుకున్నారు.

కరీమ్‌గంజ్ పట్టణం మూడింట ఒక వంతుభాగం జలమయమై పోయింది. వరదబాధితులకు వాలుగు శిబిరాలలో నివాస సౌకర్యాలు కల్పించారు.

మహాపెగడ్గా ప్రవహించే కాచర్ నది నీటిమట్టం ప్రమాదస్థాయిని దాటింది సిల్చార్ పట్టణాన్ని వరదలబారినుండి సంరక్షించడానికి సహాయకోసం సైనికులను రప్పించారు.

ఈ కాచర్ నది కరీంగంజ్ జిల్లామీదుగా ప్రవహిస్తూ తూర్పుపాకిస్తాన్ ప్రాంతంలోకి చేరుకొంటుంది

బ్రహ్మపుత్రనదిలో వరదలు తగ్గే ముఖం పట్టినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రమంతటా కలిపి వరదలవల్ల 60 వేల మంది నిర్వాసితులైనట్టు ప్రభుత్వ అంచనా లఖిమ్‌పూర్ శివ్‌సాగర్ నౌగాంగ్, కామరూప్ జిల్లాలలో బ్రహ్మపుత్ర ఇంకా ఇతర ఉపనదులలో వరదలు వచ్చి తోకపువచ్చిన పంటలకు భారీయెత్తున నష్టాలు వాటిల్లినాయి. గత శనివారంనాడు అస్సామ్ రాష్ట్రానికి ఇతర ప్రాంతాలతో సంబంధాలే తెగిపోయాయి, రైలు కట్టలు గండ్లుపడ్డాయి. అనేక చోట్ల రోడ్లు తెగిపోయాయి.

బీహార్ వడగాడ్పులలో 303 మంది మృతి

పాట్నా, జూన్ 13 (పి. టి. ఐ)

గత తొమ్మిది రోజులనుండి బీహార్‌లో వడగాడ్పులఫలితంగా ఇంతవరకు 303 మంది మరణించినట్టు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. ఇంతటి ప్రచండమైన వడగాడ్పులు బీహార్‌లో ఇదివరకెన్నడూ లేవని తెలుపుతున్నారు.

ఎ.ఐ.సి.సి. సభలకు మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సన్నాహాలు

బొంబాయి జూన్ 13 (పిటిఐ)

అక్టోబర్ మొదటి వారంలో పౌరంగాబాద్‌లో జరగనున్న ఎ.ఐ.సి.సి మహాసభలకు సన్నాహాలను గురించి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేడు చర్చించినది.

పంచాంగం

మంగళవారం జూన్ 14

స్వస్తిశ్రీ జాంద్రమాన పరాభవ నామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ పంచదశి రాత్రి (తెల్లవారుజామున) గం 4-20 నిం॥ వరకు తదుపరి ద్వాదశి ఆశ్వని దివారాత్రములు పూర్తి వర్జ్యం రాత్రి (తెల్లవారు జామున) గం 2-33 నిం॥ నుండి గం 4-15 నిం॥ వరకు

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణాలకు సంబంధ విషయములకూ, వ్యాక్యులేషన్‌కూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ బంధుమిత్రుల నుండి వస్తాయి పెట్టుకూ శుభము

మధ్యాహ్న సాయం సమయాలు బహిరంగ సభలకూ, వ్యాపారపు ఉప్పందములకూ, వ్యాక్యులేషన్‌కూ ఉద్యోగ ప్రయత్నములకూ ప్రయాణములకూ శుభము.

వ్యాపారరంగం: బంగారము, పత్తి అవసరాల యథాశక్తిగా నుండును. వెండి, నూనెలు, నూనెగింజలు, స్టాకులు షేర్లు ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం 14, జూన్ 66

బొంబాయి రైలు ప్రమాదం

సోమవారం ఉదయం బొంబాయిలో రెండు రైలుబండ్లు ఢీకొనడం దేశవ్యాప్తంగా బహుళంగా జరుగుతున్న దారుణ ప్రమాదపరంపరలో మరొకటి; చెప్పలేనన్ని బాధలతో యాతిబాధలతో భారతీయ ప్రజా హృదయం నొప్పటికే మొద్దు వారిపోయింది. పాలకవర్గం హృదయం ఏనాడో మొద్దువారింది. ఇటీవల రైలు ప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరిగింది. వాటిలో కొన్ని మాత్రమే ప్రమాదాలు. తక్కినవి విద్రోహుల చర్యలు.

బొంబాయివంటి క్రిక్కిరిసిన మహానగరంలో, అందులో మాతుంగా స్టేషన్‌లో, ఉదయం ఏడు గంటలకు రెండు సబర్బన్ ఎలక్ట్రిక్ రైళ్లు ముఖాముఖి ఢీకొన్నాయంటే మృతులసంఖ్య రెండు అంకెల మొత్తంలో ఉండటం అసంభవం. ఆ రైలు బళ్లు మహావేగంగా పయనిస్తాయి. అతివేగంతో ఢీకొన్నప్పుడు ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఒకొక్క "బోగీ"లో అధమ పక్షం వందమంది ప్రయాణీకులుంటారు. ఫుట్‌బోర్డులపై నిలబడేవారే కనీసం పాతిక మంది ఎల్లప్పుడూ ఉంటారు. అలాంటి పరిస్థితిలో ఎందరు మరణిస్తారో, ఎందరు తీవ్రంగా క్షతగాత్రులవుతారో ఊహించుకోవచ్చును.

విధ్వంసక చర్యల సంగతి అటుంచుదాము. ప్రమాదాలు మాత్రం యింత బహుళంగా ఎందుకు జరగాలి? ఎన్నడో అరుదుగా జరిగితే ప్రమాదం. అంతేగాని తరుచుగా జరిగితే? రైల్వేల నిర్వహణ విధానంలోనో ఎక్కడో లోపం ఉన్నట్లు కాదా? యంత్ర పరికరాలు సరిగా పనిచేయకపోవడంవల్ల ప్రమాదం జరుగుతుంది; లేదా సిబ్బందీ అసమర్థతవల్ల, నిర్లక్ష్యంవల్ల, ప్రమాదం జరుగుతుంది. యంత్ర పరికరాలు సరిగా పని చేయలేదని చెప్పినా, చివరకు బాధ్యులు సిబ్బందీకాదా? ఎప్పటికప్పుడు వాటిని పరిశీలించి, ఎలా పేళలా అని నిర్దిష్టంగా ఉండేటట్లు చూడకలసిన బాధ్యత సిబ్బందిది.

ప్రమాదాలు ఎక్కువవుతున్నాయంటే సిబ్బందిలో బాధ్యత, క్రమశిక్షణ తక్కువవుతున్నాయని అర్థం; ఎందువల్ల? అభ్యర్థులకు ఉద్యోగాలు (చిన్నవైనా, పెద్దవైనా) యివ్వడంనుండి ప్రమోషన్లవరకూ అన్నింటికీ లంచాలు బద్దలూ మారిపోయాయి. అర్హతకూ, సామర్థ్యానికీ, శీలానికీ, యోగ్యతకూ ప్రాముఖ్యం పోయి కర్తవ్య నిర్వహణతో నిమిత్తం లేని యితర కొలమానాలు వచ్చాయి. వాటి వల్ల జనించే హానీ చాలదన్నట్లు రాజకీయ పెత్తందారులజోక్యం, ప్రాపకాలు అనివార్యంగా జోరబడ్డాయి. వాటన్నిటికీ, తోడు చాలీచాలని వేతనాలు; అధికధరల బెడద; మారిపోయిన విలువలు సంతృప్తిగా, హాయిగా ఉండే సిబ్బందీ కొద్దిమంది అయితే నిస్పృహతో, నిర్లిప్తతతో కాలక్షేపం చేసేవారు అత్యధికులు. పర్యవసానంగా క్రమశిక్షణ సడలిపోక ఏం చేస్తుంది?

అసలు పాలక వర్గంలోనే పూర్తిగా శిథిలమై పోయిన క్రమశిక్షణ సమాజంలో ఎలా ఊపిరి పీల్చుకుంటుంది? బాహ్యంగా ఏవో తళుకు బెళుకులతో, బాధ్యతారహితమైన తియ్యనివాగ్దానాలతో ప్రక్షణాని కాక్షణం కాలక్షేపం చేయడాన్ని లలిత కళగా ఆరాధిస్తున్న పాలక వర్గం పుణాదుల గురించి ఎందుకాలోచిస్తుంది?

రైలు ప్రమాదాలసంఖ్య ఎంత పెరిగినా పాలకవర్గపు అంతరాత్మ బాధపడదు. రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఒక పట్టాన చలించే నాయకుడుకాదు. కొన్నేళ్ల క్రితం లాల్ బహాదుర్ శాస్త్రి రైల్వేమంత్రిగా ఉన్నప్పుడు దక్షిణాదిన ఘోరమైన రైలు ప్రమాదం జరిగితే, ఆయన, హృదయం క్షోభిల్లి వెంటనే రాజీనామా చేసారు. సత్సంప్రదాయాలకోసం ఆదర్శాల కోసం జీవించే లాల్ బహాదుర్ లాంటి "వెర్రిబాగుల"వాయకులు నేడు ఎవరున్నారు? శ్రీ ఎస్. కె. పాటిల్ బొంబాయికి సాక్షాత్తూ మకుటంలేని మహారాజు అని ప్రతీతి. అక్కడ ఘోరమైన రైలు ప్రమాదం జరిగింది. పాటిల్ ఏం చేస్తారు? కేంద్ర మంత్రివర్గం ఏం చేస్తుంది? సానుభూతి సందేశాలు పంపించేసి వేరే పని చూసుకుంటారు. మహా అయితే ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు.

"తినగ తినగ వేము తీయనుండు" అన్నట్లు ప్రజానీకం క్రమంగా అన్నిరకాల బాధలకూ, విషాదాలకూ అలవాటు పడింది. రూపాయి విలువ ఒక్కటే కాదు, దేశమే అన్ని విధాలా "డివాల్యూ" అయి నీరసంగా కాలం గడుపుతున్నది. అంచేత రైలు ప్రమాదాలు ఒక లెక్కా? అతివృష్టి, అనావృష్టి బస్సు, రైలు, విమానం వగైరా ప్రమాదాలు, కరువు, కాటకం మొదలైనవి అన్నీ కలిసి జనాభా తరుగుదలకు యథాశక్తి తోడ్పడుతున్నాయి. ప్రతి విషాదంలోనూ కొంతమంచి ఉంటుందని గాంధీజీ చెప్పనేచెప్పారు. పరిస్థితులు యిలాగే నడిస్తే కొంతకాలానికి కుటుంబ నియంత్రణ వధకం అవసరపడుతుంది. బొంబాయి ప్రమాదపు అభాగ్యులకు సానుభూతి తెలిపితేలాలు; అన్నింటికన్నా ముఖ్యమైన జనరల్ ఎన్నికలు దగ్గరపడుతున్నవి.

గుత్తవ్యాపార ధోరణి నిరోదనా మార్గాలపై త్వరలో పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 13 (యు.ఎన్.ఐ)

గుత్తవ్యాపార నివారణ మార్గాల పరిశీలనసంఘం సమర్పించిన నివేదికలోని సిఫారుసులను పురస్కరించుకొని అనుసరించవలసిన శాసన శాస్త్రాచరణ విధానంపై న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పాఠక్ త్వరలో అఖిల, వాణిజ్య పరిశ్రమల మంత్రులతోను, ఉక్కు, ఇనుము శాఖ మంత్రితోను చర్చలు జరుపుతారు.

శ్రీ కె.సి. దాసిగుప్తా అధ్యక్షతన 1964వ సంవత్సరం ఏప్రియల్ నెలలో ప్రభుత్వం నెలకొల్పిన ఈ పరిశీలన సంఘం గత అక్టోబర్ నెలలో నివేదికను సమర్పించింది

గుత్తదారి విధానాలపై తగు అభిప్రాయాలను ఏర్పాటు చేసి నిర్బంధాలు విధించి, అట్టి విధానాన్ని నిరోధించడానికి ఒక ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన కనీసం ముగురు సభ్యులు గల ఒక శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని, పరిశీలన సంఘం సిఫార్సు చేసింది. ఈ సంఘం చేసిన సిఫార్సులలో ఇది ప్రధానమైనది

న్యాయ మంత్రిత్వశాఖ రూపొందించిన నివేదికను అనుసరించి శ్రీ పాఠక్ తనతోటి మంత్రులతో చర్చలు జరుపుతారు. గుత్త విధానాన్ని అదుపులో నుంచడానికి ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలు నిబంధనలను వివరించడానికి తోడు. ఈ నివేదిక మరికొన్ని ప్రత్యామ్నాయ సూచనలను కూడా చేసినట్టు తెలుస్తోంది.

ప్రత్యామ్నాయసూచనలు స్థూలంగా మూడు తరగతుల క్రింద పేర్కొనబడినాయి.

ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను, నిబంధనలను ఎంతవరకు పటిష్టంగా చేయాలి. ఈ సందర్భంలో ఇలాంటి అదనం ఏ శాసనాలను రూపొందించి ఏ చర్యలు తీసుకోవాలి? పరిశీలనాసంఘం సిఫార్సు చేసినట్టు ఒక ప్రత్యేక సంస్థను రూపొందించడం అవసరమా?

పారిశ్రామికాభివృద్ధి భంగకరమైన ఎటి ఓధానాన్ని అనుసరించకూడదనే స్థూలమైన అభిప్రాయం గోచరిస్తోంది ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారసంస్థల సంఖ్యను పెంచకూడదు.

ధరలను నిర్ణయించడానికి టారిఫ్ కమిషన్ ఉన్నది. పరిశ్రమల అభివృద్ధి చట్టం, కంపెనీలచట్టం, మొదలైనవి కంపెనీల నిర్వహణాధికారాలతో సహా, పరిశ్రమల కార్యక్రమాలను క్రమబద్ధం చేస్తున్నాయి.

వివిధసంస్థల కృషిని సమన్వయ పరచడం మిక్కిలి అవసరమని పరిశీలనా సంఘం సూచించింది

శ్రీ పాఠక్ తోటి మంత్రులతో చర్చలు జరిపిన అనంతరం, భావిశాసనంలో అనుసరించవలసిన విధానం ప్రవేశపెట్టే మాతన మార్పులు మొదలైన వాటి పూర్తి స్వరూపం వెల్లడౌతుంది. అటు తరువాత మంత్రివర్గపు ఆమోదానికి ప్రతిపాదనలు లాంఛన ప్రాయంగా పంపుతారు.

ఇదివరకే శ్రీ పాఠక్, ప్లానింగు మంత్రితో ప్రాథమిక చర్చలనుజరిపారు ప్లానింగు మంత్రిని ఆయన సమర్థన పర్యాయం కలుసుకొంటారు.

పరిశీలనాసంఘం సిఫార్సులనుఅనుసరించి పరిశ్రమల విషయంలో కాలోచితమైన ప్రతిపాదనలను ప్రవేశపెట్టడం సంభవం.

కలకత్తా స్టేడియంవద్ద ప్రేక్షకులపై బాష్పవాయు ప్రయోగం

కలకత్తా జూన్ 13 (పి.టి.ఐ)

నేడు ఇక్కడ జరిగిన ఫుట్‌బాల్ క్రీడా పోటీని చూడానికి ఆలస్యంగా వచ్చినవారు క్రీడా స్థలం ప్రేక్షకులతో కిక్కిరిసివున్న కారణాన గేట్లవద్ద గుమిగూడవలసి వచ్చింది. వారు స్టేడియంలోపలికి ప్రవేశించడానికి ప్రయత్నిస్తూ పోలీసులతో ఘర్షణ పడ్డారు, ప్రేక్షకుల సమూహాన్ని చెదర కొట్టడానికి పోలీసులు అరుసార్లు బాష్పవాయుప్రయోగం జరిపారు తూర్పు రైల్వే సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ జట్లల మధ్య ఫుట్‌బాల్ మ్యాచి జరిగింది.

స్టేడియం వెలుపల ప్రారంభమైన గలాటావల్ల మ్యాచిలో పాల్గొనవలసిన రైల్వేజట్టు స్టేడియంలో ప్రవేశించడానికి వీలులేకపోయిందని తీరివల్ల ఫుట్‌బాల్ మ్యాచి 25 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైనది.

ప్రేక్షకులమధ్య తీవ్ర స్థాయిలో మర్దన జరిగింది. పోలీసులు గుంపును చెదరగొట్టడానికి పెక్కు పర్యాయములు లాఠీచార్జీలు జరిపారు, ఆశ్రుగుడు బాష్పవాయువును ఉపయోగించారు.

ఉద్రిక్తత్తలైన వేలాది ప్రేక్షకులు స్టేడియంవద్ద ఏర్పాటైన కొన్ని స్టాండులను తగులపెట్ట ప్రయత్నించారు. పోలీసులు స్టేడియం నిండుంది మంటలను ఆర్పారు.

దొంగచాటుగా రవాణా చేస్తున్న ధాన్యంస్వాధీనం

మహాబూబ్‌నగర్ జూన్ 13

వీడుబల్లపై 1600 రూపాయలు విలువగల 20 బస్తాలు ధాన్యం 10 బస్తాలు బియ్యం, కర్ణాటక సరిహద్దుకు మూడు ఫర్లాంగుల దూరంలో ఉన్న మహబూబ్‌నగర్ జిల్లాలోని ఐందేల్ గడ్డకు అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నారు ఈ సందర్భంలోనలుగురు నిందితులు యజమానులైన ఇద్దరుముద్దాయిలు పరారీ అయినారు. బళ్లు డ్రైవర్లను అరెస్టు చేసారు. వంచవామా చేసి బండి నరుకును స్వాధీన పరచుకొన్నారు కొడంగల్ పోలీసు స్టేషన్‌లో కేసులు దాఖలు చేశారు.

పదిహేను బళ్లపై 45 బస్తాలు ధాన్యం, 15 బస్తాలు బియ్యం, 1600 రూపాయలు విలువగల సరుకును అక్రమంగా రవాణా చేస్తుండగా మహబూబ్‌నగర్ జిల్లాలోని బిజాల్ గ్రామం వద్ద పట్టుకొన్నారు వంచవామా జరిపి పూర్తి సరుకును స్వాధీనపరచుకొన్నారు. నిందితులందరిని అరెస్టు చేసి 11 కేసులు దాఖలు చేశారు

నల్లగొండ ఆసుపత్రిలో టి. బి. వార్డుకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

దేవరకొండ, జూన్ 13

ఇటీవల నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయవ్యాధి వార్డుకు ప్రారంభోత్సవం చేయడానికి రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ ఖాదిర్, ప్రజారోగ్యశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ వచ్చారు. ఈ సందర్భంలో, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో నిల్వుదిని పెంచాలని, వెంటనే ఒక లేడీ డాక్టర్‌ను నియమించాలనీ ప్రజలపక్షాన శ్రీ ఎం. కొండలరావు వారికి విజ్ఞప్తి చేశారు,

ఈ విజ్ఞప్తిని పానుభూతితో పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలుస్తోంది.

సైగాన్ ప్రభుత్వానికి అనుకూలంగా కాథలిక్‌ల ప్రదర్శన

హ్యూ దక్షిణవియత్నామ్,

జూన్ 13 (రాయిటర్)

దక్షిణవియత్నామ్‌లో సైనిక ప్రభుత్వాన్ని అమెరికా సమర్థిస్తున్నందుకు నిరసనగా ఇద్దరు బౌద్ధ విద్యార్థులు, ఒక్కొక్కరు తమ శిరస్సులను ఖండించి అర్పణంతో వారు ప్రెసిడెంటు జాన్సన్‌కు లేఖలు వ్రాసి వారుసేసిన పనిని ఆ లేఖలలో పేర్కొన్నారు.

కాని, సైగాన్‌లో 10 వేల మంది రోమన్ కాథలిక్ యువకులు సైనిక పరిపాలనాధికారులను సమర్థిస్తూ భారీ యెత్తున ప్రదర్శనలు జరిపారు.

ఇళ్ళలో తయారుచేసిన సైనిక దుస్తులను ధరించి, వీధులగుండా ఊరేగుతూ, వారు నినాదాలు చేశారు.

బౌద్ధులు కొనసాగిస్తున్న రాజకీయాందోళనోద్యమాన్ని ప్రతిఘటించడానికి చెనుకాడుతున్న ప్రభుత్వ అనుకూలతకు ఒక హెచ్చరికగా ఈ భారీ ప్రదర్శన జరిగింది.

ప్రముఖ కాథలిక్ మతాచార్యుడు కార్డినల్ టాన్-డు, ప్రదర్శనలు అటు తరువాత ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ కమ్యూనిస్టు మాయాజాగురులలో చిక్కుకొని నట్టి కొద్దిమంది ఉద్రిక్తులు ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో నిమగ్నులైనారని చెప్పారు.

ఈ సమయంలోనే సైగాన్‌లో మరొకవైపున జాబావు 8 వేలమంది బౌద్ధులుకేంద్రబౌద్ధాలయంలో ప్రార్థనా సమావేశం జరిపారు.

ఉక్కు శిరస్త్రాణములు ధరించిన వందలాది పోలీసులు నగరంలో పహారా ఇస్తున్నారు. కాని కాథలిక్‌లు బౌద్ధులు ప్రశాంతంగా ఎవరి ఇళ్లకువారు వెళ్లిపోయారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనోద్యమాన్ని కొనసాగిస్తున్న కేంద్రాలలో ప్రధానమైన న్హాట్రాంగ్‌లో వీరులలో అనేకులు బౌద్ధ వేదికలను వెలకొల్పారు.

బౌద్ధవేదికలలో ఒకదానినిమోటారు లారీ ఢీకొన వందుకు నిరసనగా బౌద్ధ యువజనోద్యమంలో సాపాటి అయిన ఒక యువకుడు తనవేటును ఖండించుకొనినాడు. అటుతరువాత అమెరికన్ అధికారి బౌద్ధపీఠాధిపతికి క్షమాపణ చెప్పుకొన్నాడు.

కృష్ణామండల రచయితల సంఘ వార్షికోత్సవం

గుడివాడ, జూన్ 13

ఇటీవల గుడివాడలో శ్రీ తేకమళ్ళ రామచంద్రరావు అధ్యక్షతను కృష్ణా మండల రచయితల సంఘ వార్షికోత్సవం జరిగింది.

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు కార్యదర్శి నివేదికను శ్రీయుతులు కొత్త భావయ్య చౌదరి మండలపక్ష ఉపేంద్రశర్మ డాక్టరు ఎ. ఎన్. రావు చెడుకూరి శాలిహోత్రేశ్వరశర్మ గోరెపాటి వెంకటసుబ్బయ్య పి.వి.యల్ నరసింహారావు పంపిన సందేశాలను చదివారు. శ్రీ కోడూరి శ్రీరాములు గారును శ్రీ తమ్మలపల్లి రాజేశ్వరానంద శర్మగారును పద్యాలు చదివారు

రచనలను రచయితలను గురించి శ్రీయుతులు మల్లవల్లి రామలింగశాస్త్రి, సోమాని వెంకటప్పయ్యశాస్త్రి ముక్కుకట్ల విశ్వేశ్వర శాస్త్రి, యల్లరాజు విజయ రామయ్య వెన్నపాల చినరామస్వామి ప్రసంగించారు

సంఘాభివృద్ధికి ఒక ప్రణాళికను తయారు చేయటకు తేకమళ్ళ రామచంద్రరావు, కోగంటి దుర్గామల్లికార్జునరావు కోడూరి శ్రీరాములుగార్లతో ఒక ఉపసంఘం నియమించారు

దేశభక్తిని ప్రబోధించు రచనలను ప్రాయాలని రచయితలను కోరారు. తమ రచనలను ప్రచురించుకొనటకు వేద రచయితలకు తోడ్పడాలని, ప్రతి సంవత్సర దరభాస్తులలో నిమిత్తం లేకుండా భాషాసేవకొరకు యావల్లీపం గౌరవ వేతనము నొసగవలెనని యు ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు

రాబోవు సంవత్సరానికి శ్రీ తేకమళ్ళ రామచంద్రరావు అధ్యక్షుడుగా శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు కార్యదర్శిగా శ్రీ యు ము లు శ్రీ రాంవీర ప్రభాకరి అయ్యంకి వెంకటరమణయ్య, కోడూరు శ్రీరాములు ముక్కేవి శ్రీరంగాచార్యులు సభ్యులను ఎన్నుకొన్నారు. శ్రీ దుర్గామల్లికార్జునరావు వందన సమర్పణ చేశారు.

వరంగల్ జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళనం

వరంగల్, జూన్ 13

వరంగల్ జిల్లా చేనేత కార్యకర్తల సమ్మేళనం ఈనెల 24 26 తేదీలలో వరంగల్‌లో జరుగుతుందని అఖిలభారత సంఘం తెలియజేసింది

ఈ సమ్మేళనానికి మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ పల్లారి బాలరాజు ప్రారంభోపన్యాసం గావిస్తారు శ్రీ టి పాయగీవారి, అఖిలభారత చేనేత పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ మాలాని సోమప్ప, హైదరాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ పత్తి పాపయ్య, శ్రీ గుంటక నర్సయ్య పాల్గొంటారు ప్రసంగిస్తారు

గుడివాడలో కొత్త భావయ్యచౌదరి సప్తతి మహోత్సవం

గుడివాడ జూన్ 13

ఇటీవల గుడివాడలో పామర్రు భారతి మిత్ర అధ్యర్యాన విమర్శకాగ్రేసర శ్రీ కొత్త భావయ్యచౌదరి 70వ జన్మదినోత్సవం జరిగింది సభకు శ్రీ వేదము రామప్పకవు అధ్యక్షత వహించారు కాళీకలు దైవప్రార్థన చేశారు

శ్రీ భావయ్యచౌదరి సత్యాన్వేషణ పరుడని అధ్యక్షుడు అన్నారు. సభ జయప్రదం కావాలని కోరుతూ పెద్దలు పంపిన సందేశాలను శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావు చదివారు. శ్రీ కోడూరి శ్రీరాములు ప్రసంగించారు. పద్యములు చదివారు.

శ్రీయుతులు కాశాని నరసింహారావు కోగంటి దుర్గామల్లికార్జునరావు శ్రీ భావయ్యచౌదరి భాషాసేవను ప్రశంసించారు.

ప్రైవేటు విద్యా సంస్థలపై సమగ్ర బిల్లుకు ఒక్కరాష్ట్రమే సమ్మతి తెలిపిన సూచన

న్యూఢిల్లీ, జూన్ 13 పి.టి.ఐ

దేశంలోని ప్రైవేటు విద్యాసంస్థలను క్రమబద్ధం చేసి, వాటి పై పర్యవేక్షణాధికారం రూపొందించడానికి సమగ్ర బిల్లును పరిశీలించే నిమిత్తం విద్యామంత్రుల సమావేశం మార్చి 5 లో ఈనెల 18 19 వ తేదీలలో జరుగుతుంది.

ప్రైవేటు విద్యా సంస్థలలో కొనసాగుతున్న "లంచగొండితనం" వాటిని క్రమబద్ధం చేయడానికి తగు అధికారాలు లేకపోవడంవల్ల విద్యా వ్యవహారాల కేంద్ర సలహా బోర్డు పార్లమెంటులో కొందరు సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళన ఫలితంగా ఈ బిల్లు రూపొందించబడింది.

ఈ చర్యలపై బిల్లును ప్రవేశపెట్టడానికి ఉమ్మడిశాసనసభ ప్రభుత్వం మినహా ఇతర రాష్ట్రాలేవీ సమ్మతి బిల్లుపై తమ అభిప్రాయాలను పంపలేదు. సమ్మతిబిల్లు ప్రతిని అన్ని రాష్ట్రాలకు వాటి అభిప్రాయాలు తెలపాలని కోరుతూ ఇదివరకే పంపారు.

విద్యారంగంలో వ్యక్తులునిర్వహించే సంస్థలను అణచివేయకుండా ఉండే చర్యతీసి సమగ్రబిల్లును రూపొందించడానికి సముచితమైన ప్రతిపాదనలు కొనసాగుతున్నట్లు అధికారవర్గాలవల్ల తెలుస్తోంది. పరిగణన పొందిన డిగ్రీ, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులకువిద్యార్థులనుతయారు చేయడానికి పూనుకొనే విద్యాసంస్థలు పరిగణన పొందనట్టి వాటికి మాత్రమే ఈ బిల్లుఅవకాశం పరిమితమైంది.

ఈ బిల్లును అనుసరించి విద్యాసంస్థను నెలకొల్పడానికి, నిర్వహించడానికి, ఇందునిమిత్తం రాష్ట్రప్రభుత్వం నియమించే అర్హతగల అధికారియొక్క లిఖితపూర్వకమైన అనుమతిని పొందనిదే ఎట్టి ప్రైవేట్ విద్యాసంస్థను నెలకొల్పకూడదు, నిర్వహించకూడదు.

ఈ చట్టం అమలుపరచేటాటికి ఇటువంటి సంస్థను ప్రారంభించే ప్రతి వ్యవస్థాపకుడు, అట్టి సంస్థను నెలకొల్పడానికి లేక నిర్వహించడానికి అర్హతగల అధికారి అనుమతిని పొంది ఉండాలి. అట్టి అనుమతిని పొందడానికి ఆ విద్యాసంస్థలో బోధించే కోర్సుల వివరాలు విద్యార్థులకు ఏర్పాటుచేసే సౌకర్యాలు ఉపాధ్యాయ సిబ్బంది. పరికరాలు మొదలైనవాటికి సంబంధించిన వివరాలు అధికారికి నివేదించవలసి ఉంటుంది.

ప్రస్తుతం అమలులో ఉన్న విద్యాసంస్థలలో, 200 మంది కంటె ఎక్కువ విద్యార్థులు కలిగి, పాలిటా అజాయంగ వేలకు మించినట్టి విద్యా సంస్థలు, పై అధికారి నిర్దేశించిన పట్టిక ప్రకారం సంస్థ నిర్వహణ విషయంలో ఒక పద్ధతిని తయారు చేయాలి. అనుమతి పొందిన విద్యా సంస్థల జాబితాను, ఏ అనుమతిని రద్దుచేసిన సంస్థల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం వీటా ప్రకటించాలి.

మృతవీరులకు అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ జోహార్లు

కెవాలి జూన్ 13 (పి.టి.ఐ.)

(యు ఎన్ ఐ)

అతివాద కమ్యూనిస్ట్ పార్టీ పోలిట్ బ్యూరో సమావేశాలు నిన్న ఉదయం ముగిసాయి. కేంద్రకమిటి సమావేశాలు నిన్నటి నే ఇక్కడ ఆరంభమైనాయి. మొత్తం 35 మంది సభ్యులలో సూ 32 మంది ఈ సమావేశాలకు హాజరవుతున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య సభ్యులకు స్వాగతం చెప్పారు.

అగ్రనాయకు లందరూ నిర్బంధంలో ఉండగా పార్టీ నిర్మాణానికి ప్రశంసనీయంగా కృషి చేసిన కార్యకర్తలను ఆయన అభినందించారు.

మహారాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు పరులేకర్, భారత కమ్యూనిస్టు పార్టీస్థాపకులలో యీతరైన అబ్దుల్ హాలీమ్‌ల మృతికి గాఢ సంతాపం తెలుపుతూ కేంద్ర కమిటి తీర్మానించినట్టు పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ మాకినేని బసవ పున్నయ్య పత్రికా విలేకరులకు తెలిపారు.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరిపి పోలీస్ కాల్పులలో అమరులు జానిన మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ కేంద్ర కమిటి మరొక తీర్మానం ఆమోదించింది బస్తర్ మహారాజా ప్రవీణ్ చంద్ర భంజ్ దేవ్ మృతికి చారి తీసిన జగదల్పూర్ సంఘటనను రెండవ "జలియన్ వాలాబాగ్" అనివర్ణిస్తూ కేంద్ర కమిటి విమర్శించింది.

ఆహారం, తదితర సమస్యలపై ఉద్యమాలు నడపడానికి ప్రజలను సమీకరించే కార్యక్రమాన్ని ఈ సమావేశాలలో రూపొందిస్తారు.

సుప్రీమ్ సోవియట్‌కు ఎన్నికలు

మాస్కో, జూన్ 13 (రాయిటర్)

సుప్రీమ్ సోవియట్‌కు నిన్న జరిగిన ఎన్నికలలో రష్యాప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వోట్లు వేసారు ఎన్నికలలో పోటి చేసున్న 15 17 మంది అభ్యర్థులలో రష్యా ప్రభావ వాయకులందరూ ఉన్నారు.

మాస్కోలోని పోలింగ్ కేంద్రాలన్నిటిని అందంగా అలంకరించారు. అధిక సంఖ్యలో వోటింగ్‌లో పాల్గొనవలసిగా సోవియట్ ప్రజలనుప్రోద్బలించింది.

అభ్యర్థులను ఎన్నిక చేసుకునేందుకు వోటర్లకు అవకాశంలేదు. ఐతేఅభ్యర్థి తనకు నచ్చిన పక్షంలో బ్యాలట్ పత్రం నుండి వోటరు అభ్యర్థి పేరు కొట్టి వేయవచ్చు.

కార్మిక సర్కారు వ్యయం తగ్గించుమనకు సంజీవయ్య విజ్ఞప్తి

బొంబాయి జూన్ 13 పి టి ఐ

మోటారు కార్మికుల నిర్వాణ పరిశ్రమకు చెందిన వారు అన్ని విధాలా ధరలు తగ్గించడానికి వాణ్యతను అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య నేడు విజ్ఞప్తి చేశారు

భారత కార్మిక ఉత్పాదకుల అరవ వార్షిక మహోత్సవాలలో ప్రసంగిస్తూ భారత దేశంలో బహుళాలన్నిటికంటే పెద్దవైనవి కార్మికులేనేమోనని శ్రీ సంజీవయ్య అన్నారు. ఈ ధరలు ఇలాగే ఉంటే అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీకి భారత దేశం నిలువగలగడం అసాధ్యం అని ఆయన చెప్పారు తెప్పుకోతగినంత పరిమాణంలో కార్మికుల విడిభాగాలను ఎగుమతి చేయాలనుకుంటే ప్రతిపాదన నిజంగా అమలు జరపాలంటే ఉత్పత్తి వ్యయాన్ని ధరలను తగ్గించడానికి తీవ్ర కృషి చేయండి. అవసరం అని ఆయన చెప్పారు

ఈ పరిశ్రమకైగల కొన్ని కంట్రోళ్ళను ఎత్తివేయాలన్న అభ్యర్థనను శ్రీ సంజీవయ్య తిరస్కరించారు. అవసరమైన రక్షణలు కల్పిస్తూ కర్మాగారాలకంట్రోళ్ళను ఎత్తివేయడమే ప్రభుత్వ విధానం అయితే, అవసరాలకూ సరఫరాకూ శక్తికీ మధ్య సమతుల్యత సాధించడానికి సర్వదేవరకూ పూర్తిగా కంట్రోళ్ళను ఎత్తివేయడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

మోటారుకార్మిక పరిశ్రమలో ఉత్పత్తి వ్యయాన్ని గురించి పరిశీలించి వివిధ రకాల మోటారుకు సరిసమైన ధరలు వ్యాపారులకు ఉండవలసిన న్యాయమైన లాభం నిర్ణయిస్తూ సిఫార్సులు చేయాలని టారిఫ్ కమిషన్‌ను ప్రభుత్వం కోరిందని ఆయన తెలియజేశారు.

తక్కువధర కార్మిక నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, మనకు గల వనరులు, వాటిని వివిధ పరిశ్రమల ప్రాధాన్యతా క్రిత్యా సేటాయించవలసిన అవసరం దృష్ట్యాఈ విషయాన్ని పరిశీలించవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

కార్మిక ప్రణాళికలో పారిశ్రామికోత్పత్తి లక్ష్యాలు మూడవ ప్రణాళికకు దాదాపు రెట్టింపుగా ఉన్నందువల్ల మన పైగల గురుతర బాధ్యతను గుర్తించి అధికోత్పత్తికి పూనుకోవాలని ఆయన పారిశ్రామిక వేత్తలను కోరారు.

మన దేశంలో అభ్యమయ్యే ముడి సమువులను మాత్రమే ఉపయోగించుకొంటూ మాటికి మారుపాళ్ళు స్వయం పోషకత్వం సాధించుకోవడం శాస్త్రీయ పాంకేతిక విజ్ఞానాన్ని కూడా సమృద్ధిగా సమకూర్చుకోవడంమనఅవసరం కావాలని ఆయన చెప్పారు.

బాహాబాలు, ముఖ్యంగా ప్యాకెజర్ కార్మికులు తలోతిక్కువ స్థాయిలో ఉండడం పట్ల ఆందోళనను వ్యక్తపరిచిన సందర్భంలో దేశ మార్కెటులు బలపరచుకోవడానికి అధికంగా ఎగుమతి అవకాశాలను సంపాదించుకోవడానికి ఉత్తమ ప్రమాణాలను పాటించడం అవసరమని పరిశ్రమల మంత్రి చెప్పారు.

ఉత్తమ ప్రమాణాలను పాటించడానికి ఒక ప్రపంచ వాణియ మార్కెటిని దాపాందించి దానిని పాంకేతికత

వాణిజ్యభూమి

మద్రాసు స్టాక్ మార్కెట్‌లో సౌత్ ఇండియా విస్కోజ్ పేర్లధర 4-00 పెరుగుదల

మద్రాసు జూన్ 13

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు విరివిగా జరిగి షేర్ల ధరలు బాగా హెచ్చుతగ్గులు చూపాయి. ఈ పెరుగుదల 5 పైసల నుండి 4 రూపాయలవరకుఉంది ధోరణి దృఢంగా సాగింది.

చెక్ స్టయిల్స్‌లో సౌత్ ఇండియా విస్కోజ్ వాటాలధర 4 పెరిగిరూపాయలు 121 వద్ద ముగియగా లక్ష్మి మిల్స్ వాటాలధర 101-00 నుండి 100-75 కి తగ్గింది

పాటింగ్స్ జాబితాలోని కంపెనీల వాటాలలో కొనుగోలు విరివిగాసాగి ఒక్క పొక్తర్ లానీ వ్యాలీ వాటాలధర 10 పైసలు తగ్గడం మినహా మిగిలిన చాలా కంపెనీల వాటాల ధరలు 5 పైసలు లగాయితు 10 పైసలవరకు పెరుగుదల చూపాయి.

మిశ్రమ జాబితాలోని ఇండస్ట్రియల్స్ వాటాల ధరలు పెరుగుదల చూపాయి. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ వాటాలధర 20 పైసలు. అశోక్ లీల్యాండ్స్ వాటాలధర 15 పైసలు ఇండియా సిమెంట్స్ వాటాలధర 10 పైసలు పెరగగా మెట్టూరు కెమికల్స్ వాటాలధర 11-35 వద్దనే మార్పు లేకుండా నిదానంగా ఉంది.

ముగింపు ధరలు (జూన్ 13)

వాయిదా జాబితా:-దక్కన్ సుగర్స్ 6-70, బ్రూమౌంట్స్ 2-15, కోరమాండల్ మలబార్స్ 6-90, కప్పాలిడే చెడ్ వాటా 81-60, పొక్తర్ లానీ వ్యాలీ 3-35 పెరియకరమలై 4-77, లక్ష్మి 100-75 మదురై 81-00, సౌత్ ఇండియా విస్కోజ్ 121-00, తిరువాన్కూరు రేయాన్స్ 17-10, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-20, అశోక్ లీల్యాండ్స్ 6-00, చామ్లియా 12-20 ఇండియా సిమెంట్స్ 5-10, మెట్టూరు కెమికల్స్ 11-35.

సూనెగింజల ధరలు

బొంబాయి, జూన్ 13

నేడు బొంబాయి సూనెగింజల మార్కెట్‌లో వాయిదా వ్యాపారం ఏమీ జరగకపోగా రెడీ ధరల మార్కెట్‌లో వ్యాపారం నిశ్చలంగా ఉంది.

వేరుసెనగ రెడీ 106-00.
వేరుసెనగ మూసె రెడీ 45-90.
ఆవిసెలు రెడీ 82-00.
ఆవిసెమూసె 87-25.
ఆముదాలు రెడీ మద్రాసు 64-00
ఆముదం రెడీ (మద్రాసు) 29-00

హైదరాబాదు, జూన్ 13

రెడీ ధరలు:-
ఆముదాలు 187-00
ఆముదం 80-25
వేరుసెనగ గింజలు 180-00
వేరుసెనగ మూసె 46-00
వేరుసెనగ కేకు 48-00

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, జూన్ 13

రూపాయి మారకపు విలువ తగ్గింపు ప్రభావం హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంపై ఏమాత్రం పడినట్టులేదు. నేడు కూడా వ్యాపారం ఏమీ జరగక ధోరణి చాలా మందకొడిగా ముగిసింది.

ముగింపుధరలు (జూన్ 13)

ఆర్డినరి వాటాలజాబితా:-

కెక్ స్టయిల్స్: అజమ్‌జాహి 52-00 డి. బి, ఆర్. 72-50 ఎమ్. ఎస్. కె 1-37 సిర్ సిల్క్ 6-25, ఉస్మాన్ షాహి 88-00 సూర్యలక్ష్మి 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00 వెస్టర్న్ కెక్ స్టయిల్స్ 100-00, విజయా స్పిన్నింగ్ 7-50, ఆంధ్రా వాటన్ 100-00.

పేపర్స్:- నిర్వూర్ పేపర్ 11-98, సుగర్స్:- నిజామ్‌సుగర్ 50-00.

కెమికల్స్:- కెమికల్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ 15-00, కెమికల్ ఫైబర్స్ లైజర్స్ 6-75, బయోకెమికల్ అండ్ పెంటెక్స్ 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12, హిందుస్తాన్ పోలిమర్స్ 100-00, హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినదిది 50-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40, పబిర్ మల్టాన్ 85-50, తుంగభద్రా ఇండస్ట్రీస్ 11-25, రోలర్ ఫ్లోర్ 5-75. హైదరాబాదు ఆక్సిజన్ సిమెంట్ 58-00, హైదరాబాదు పోటరీస్ 12-00 వన్యం సిమెంట్స్ 92-00; ఇండియన్ టెటోనేటర్స్ 100-00, ఇండియన్ టెటోనేటర్స్ కొంతభాగం చెల్లించినది 60-00, ఆటోఫిన్ లిమిటెడ్ 45-00, ఉషా రిఫ్రిజిరేషన్ 10-00.

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్స్ 11-00 మోపెడ్స్ ఇండియా 10-00, ఆంధ్రా ఫౌండ్రి 10-00.

గవర్నమెంటు సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00, 4 1/2 శాతం (1974) 88-00, 4 1/4 శాతం (1970) 88-00, (1972) 88-00, 4 శాతం (1967) 94-00, (1968) 94-00, (1969) 93-00, (1971) 86-00, 5 1/2 శాతం (1977) 93-00.

హైదరాబాదు స్టేటు రుణాలు:- 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 93-00 4 3/4 శాతం (1975) 94-00, 5 శాతం (1976) 93-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:- నిజాంసుగర్స్ 5 శాతం 17-50, నిజాం సుగర్ 4 శాతం 14-02, నిర్వూర్ పేపర్ 6 శాతం 76-52 పబిర్ మల్టాన్ 7 శాతం 82-00, సిర్ సిల్క్ 6 శాతం 125-00 వన్యం సిమెంట్ 9.8 శాతం 92-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.3 శాతం 100-00, ఆంధ్రా ఫౌండ్రి 9.5 శాతం 100-00 మార్యలక్ష్మి వాటన్ 9.5 శాతం 10-00, వెస్టర్న్ కెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-000 తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00, విజయా స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 ఆంధ్రా వాటన్ 9.5 శాతం 100-00

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

ప్రత్తిమార్కెట్

బొంబాయి, జూన్ 13

బొంబాయి ప్రత్తివాయిదామార్కెట్‌లో వ్యాపారం నేడు మందకొడిగా సాగింది. మొత్తంమీద 800 బేళ్ళవ్యాపారం జరిగి ధోరణి నిశ్చలంగా ఉంది.

బి.సి.సి విదర్భ ఎమ్. పి. వీర్ వార్ (ఆగస్టు) ప్రారంభధర 907-25, ముగింపుధర 907-00.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, జూన్ 13

(ముగింపు ధరలు)

స్టీల్సు:- కాశాఆర్డినరి 157-75, ఇండియన్ ఐరన్ 28-25.

కెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 63-10, సెంట్రల్ ఇండియా 52-00, సెంచరీ 574-00, ఇండియా యునైటెడ్ ఆర్డినరి 6-08 ఇండియా యునైటెడ్ వాయిదా 0-80, కోహినూర్ 256-50, స్టాండర్డ్ 418-00, స్వదేశీ 178-00.

మిశ్రమ జాబితా:- అపోసిడేటెడ్ సిమెంట్ కంపెనీ 157-00. బేలాపూర్ సుగర్ 176-50, బొంబాయి బర్మా పాతది 59-50. బి బి పెట్రోల్ 1-40 ఇండియన్ కాపర్ 364-00, నేషనల్ రేయాన్స్ 463-50, హిందుస్తాన్ మోటార్స్ 17-56, ప్రిమియర్ ఆటో 85-50, ప్రీమియర్ కన్స్ట్రక్షన్ 256-00, సిండియా 13-92, కాశా కెమికల్ 21-00, కాశాలాంకోమోటివ్ 255-00, వోల్టాస్ 287-00, ముకుంద్ ఐరన్ 14-12 ఫటాన్ 148-75, కాశాకామిల్స్ 39-00 ఒరిస్సాసిమెంట్స్ 11-88 కి వాకు పూర్ 16-75 కాశా ఆయిల్స్ 51-00 వాల్ చంద్ నగర్ 141-00, విమ్‌కో 198-75.

బొంబాయిమార్కెట్

సోమవారం. 13-6-1966

వెండి రెడి	846-00
లవంగాలు	865-00
పుదీన	87-00
పాదరసం	7800
కర్పూరం	26-00
మిరియాలు	217-00
కొబ్బరి మూసె	44-00

మూసెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	106-00
నిజాం	108-00
కోరమాండల్ రెడి	118-00
ఆవిసె చిన్నవి	77-50
ఆవిసె పెద్దవి రెడి	82-50
ఆవిసెమూసె రెడి	87-25
ఆముదాలు (మద్రాసు)	64-00
ఆముదాలు పెద్దవి	63-00
వేరుసెనగ మూసె	45-90
ఆముదం (ముందటి)	81-50
ఆముదం (రెండవ)	20-00

కేంద్ర ఆర్థిక మంత్రి 17న నగరానికి రాక

హైదరాబాద్, జూన్ 13 (ఎ.ఎన్.ఎస్) కేంద్ర ఆర్థికమంత్రి సచీంద్రచౌధురి ఈ నెల 17వ నగరానికివస్తున్నారు. అదే రోజున ఇక్కడజరుగనున్న అఖిల భారత కస్టమ్స్‌ఎక్సైజ్ సలహామండలి సమావేశాన్ని ఆయన ప్రారంభిస్తారు.

మైకా వాణిజ్య మండలి ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 13

ఈనెలలో మే నెలలో "ది మైకా ఛేంబర్ ఆఫ్ కామర్స్" అన్న సంఘం ఈ రాష్ట్రంలో రిజిస్టర్ చేయబడింది. ఇది లాభాలు ఆర్జించటానికి ఉద్దేశింపబడిన సంఘంకాదు. ఒక కంపెనీ పని చేయనందున ఈ మేనెలలో ఆ కంపెనీ పేరును రిజిస్టర్ నుంచి తొలగించారు. మరో ప్రయివేట్ కంపెనీ రద్దుచేయబడింది

పటాన్‌చెరువు ప్రాంతంలో, పాలుగు కేసులు కోర్టులో దాఖలు చేయబడినాయి. వీటిలో రెండు కేసులు నిజాం ధనలు పాటించని ఒక కంపెనీ దాని శాఖలూకు అధికారులమీద, మరి రెండు కేసులు లిక్విడేషన్‌లోవున్న రెండు కంపెనీల లిక్విడేటర్లమీద పెట్టడం జరిగింది. నిజాం ధనలు పాటించని ఒక కంపెనీమీద పెట్టబడిన ఒక కేసు విషయంలో న్యాయస్థానం మేనెలలో తీర్పు చెప్పింది ఆ కేసులో రూ 135 జుర్మానా విధించబడింది.



వరంగల్ జిల్లాలోని పాకాలవద్ద గత 8వ తేదీన జరిగిన జిల్లా గిరిజన సభలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రసంగించిన దృశ్యం

ప్రమాణాలు పాటించని ఔషధ నిర్మాతల లైసెన్సులు రద్దు

ఆరోగ్యశాఖ నియమించిన కమిటీ సిఫార్సులు

న్యూఢిల్లీ, జూన్ 13 (పిటిఐ)

ఔషధ నియంత్రణ చట్టం కింద పొందుపరచిన కనీస ప్రమాణాలను పాటించని మందుల ఉత్పత్తిదారుల లైసెన్సులు రద్దు చేయాలని ఆరోగ్యశాఖ నియమించిన కమిటీ సిఫార్సు చేసింది.

మందుల ఉత్పత్తిదారులు ముఖ్యంగా చిన్న ఫ్యాక్టరీలవారు మందుల తయారీలో తీసుకోవలసిన కనీస జాగ్రతలు కూడా తీసుకోవడంలేదని ఈ కార్యసంఘంవారు తమ నివేదికలో పేర్కొన్నారు ప్రధాన స్వోత్పత్తి కూడా తెలియకనో లేక తెలిసి బుద్ధిపూర్వకంగానో ఇట్టి అక్రమాలను పట్టుకోవడం లేదనికూడా కమిటీ సభ్యులు నివేదికలో వ్రాసారు. చిన్న ఫ్యాక్టరీలకు వెళ్ళి చూడటమే చాలా అరుదు అని నివేదిక తెల్పి చెప్పింది

ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి ప్రతి ఫ్యాక్టరీని ఇద్దరేసి ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని కమిటీ సూచించింది

కొత్త ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరు చేయడంలో కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ అధికారి అభిప్రాయాన్ని తీసుకోవాలని కూడా కమిటీ సూచించింది

వాడకాన్ని అలవాటు కింద మార్చే మాత్రల తయారీ వినియోగం ఏకొద్ది మంది ఉత్పత్తిదారులలో, అమ్మకందారులలో పరిమితంచేసే పద్ధతి కూడా మారాలని కమిటీ అభిప్రాయ పడింది

మాదకద్రవ్యాలు దుకాణాల వారికి చిల్లర అమ్మకూడదని. ఇతర చిల్లర వర్తకులు కూడా మూసివేసిన పేకెట్లలో తప్ప విడిగా అమ్మరాదని కమిటీ సూచించింది

మహబూబ్‌నగర్‌లో 17న రాష్ట్ర నిర్మాణ కార్యకర్తల మహాసభ

హైదరాబాద్ జూన్ 13 (ఎ ఎన్ ఎస్)

మహబూబ్‌నగర్ టౌన్ హాల్‌లో ఈ నెల 17న జరిగే రాష్ట్ర నిర్మాణ కార్యకర్తల మహాసభలను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సుశీలా నాయ్యర్ ప్రారంభిస్తారు. సభకు గాంధీ స్మారక నిధి అధ్యక్షుడు శ్రీ ఆర్ ఆర్ దివాకర్ అధ్యక్షత వహిస్తారు మహాసభలు 19వ తేదీ వరకు జరుగుతాయి.

నగరంలో బహుభాషా సాంస్కృతిక సంస్థ ఏర్పాటుకు నిర్ణయం

హైదరాబాదు జూన్ 13 (ఎ.ఎన్.ఎస్)

లలిత కళలు సాహిత్యము. చలనచిత్ర పరిశ్రమ భారతీయ సంస్కృతిని ప్రోత్సహించి వాటిని ప్రచారంచేయడానికై భారతీయ కళామందిర్ పేరిట బహుభాషా సాంస్కృతిక సంస్థను నగరంలో ఏర్పాటుచేయడానికి నిన్న ఇక్కడ జరిగిన రచయితలు కళాకారుల ప్రతినిధుల సమావేశం నిశ్చయించింది సమావేశానికి డెయిలీమిలాప్ జాయింట్ ఎడిటర్ శ్రీ అల్లావుద్దిన్ హబీబ్ అధ్యక్షత వహించారు

భారత్ కళామందిర్ కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికైనారు: అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎం. ఎ రషీదు (ఎం.ఎల్.ఏ మహమ్మదీ మంజూర్ ఖాన్ ఎస్.యం మునిర్ కార్యదర్శి శ్రీ అజాంఅలీఖాన్ ఆర్థిక కార్యదర్శి శ్రీ అల్లావుద్దిన్ హబీబ్ కన్వీనర్ శ్రీ ఇబ్రాహీంపరిజీ సాహిత్య విభాగం కన్వీనర్ శ్రీ మొహియుద్దిన్ సంగీత నృత్య విభాగం కన్వీనర్ శ్రీ అక్బార్ అన్వర్ నాటక విభాగం కన్వీనర్ శ్రీ మసూద్ అన్వారీ చలనచిత్ర పరిశ్రమ విభాగం కన్వీనర్ మిస్ తన్వీల్ కార్యాలయం కార్యదర్శి) ప్రచారశాఖ కార్యదర్శి శ్రీ అబూబాకర్ యూసుఫ్ సభ్యులు శ్రీమతి రోడాబి శ్రీమతి జానతహిరా యీద్ శ్రీ చందర్ శ్రీవత్సవ శ్రీ ఇ.కమ్‌జలీద్ శ్రీ ముసిపాకమాల్ శ్రీ వి నారాయణ్ కరన్ రెడ్డి శ్రీ మహ్మద్ అలీ ఖాన్ మొయిన్. శ్రీ అజా అలీముర్తా

8వ తరగతికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు బోధించడానికి అనుమతి

జిల్లావిద్యాశాఖాధికారులకు ఉత్తర్వులు పంపినట్టు డైరెక్టర్ వెల్లడి

హైదరాబాదు జూన్ 13

కానన మండలి సభ్యులు శ్రీయుతులు చెన్నుపాటి లక్ష్మయ్య ఆంధ్రప్రదేశ్ ప్రొఫెసోరియల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. విజయరామరావు (ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు) నేడు విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ రాజగోపాల్ సుకలుకొని ఎనిమిదవ తరగతులకు బోధన ఏర్పాటు మొదలగు ముఖ్య విషయాలను చర్చించారు.

ఇంటిగ్రేటెడ్ సిలబస్ ప్రకారం సెకండరీ స్కూళ్ళలో ఎనిమిదవ తరగతి ఈ విద్యా సంవత్సరమునుండి కొత్తగా ప్రారంభమవుతున్నది. ప్రభుత్వం ఇది వరకు జారీ చేసిన ఉత్తరువు ప్రకారం ఈ ఎనిమిదవ తరగతికి బి.ఇ. ఉపాధ్యాయులే విద్యాబోధన సాగించవలసి ఉన్నది. కాని ఇందువల్ల వందలకొలది సెకండరీ గ్రేడుఉపాధ్యాయులు నిరుద్యోగులయ్యే ప్రమాదంఏర్పడింది. ఈపరిస్థితిని గుర్తించిన తరువాత, ఉపాధ్యాయులు రిటెంచికాకుండా నివారించేందుకు వచ్చిన అనేక విజ్ఞప్తులను పురస్కరించుకుని ఎనిమిదవ తరగతికి సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులేవిద్యాబోధనచేయడానికి ప్రభుత్వం అంగీకరించినది. కాని అట్టి ఉత్తరువులు పంపడంలో అలస్యమయినందున అనేక మేనేజిమెంటు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులను తొలగించుటకు నోటీసులు జారీచేసాయి. పాఠశాలలు తెరువగానే వారిని తొలగించే ప్రమాదాన్ని గురించి ఉపాధ్యాయ ప్రతినిధులు విద్యాశాఖ డైరెక్టరు దృష్టికి తీసుకువెళ్ళారు.

ఇందుకు సంబంధించి జి.వో.ఎమ్.ఎస్ నంబరు 1827 (తేది 27-5-66) ఉత్తరువును ఇంతకుముందే పంపినట్టు డైరెక్టర్ వెల్లడించారు. అందులో పట్టభద్రులైన సెకండరీ గ్రేడు టీచర్లు 8 సంవత్సరాల సర్వీసు, పట్టబద్రులు కాని సెకండరీ గ్రేడు టీచర్లు 5 సంవత్సరాల సర్వీసు కలిగిఉంటే ఎనిమిదవ తరగతికి బోధించవచ్చునని ఆ ఉత్తరువులో పేర్కొన్నట్టుడైరెక్టర్ వివరించారు.

ఈ ఉత్తరువు అందుటలో ఆలస్యమవుతున్నది. గాన టెలిగ్రాం ద్వారా జిల్లా విద్యాశాఖాధికారులకు ఈ విషయం తెలిపి ఎవ్వరూ రిటెంచికాకుండా చూడాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేయగా డైరెక్టర్ అంగీకరించారు.

ప్రాథమిక పాఠశాలలు

హయ్యర్ ఎలిమెంటరిపాఠశాలలన్నీ అప్పర్ ప్రయిమరి పాఠశాలలుగా మార్పు చెందాయి అప్పర్ ప్రయిమరి పాఠశాలలలో ప్రాథమిక తరగతులు ఉండటానికి ఇంతవరకు అవకాశం కలిగించలేదు ఆ అవకాశం కలిగించాలని ఉన్నవారిని ఉద్యోగాలనుండి తొలగించకుండా వెంటనే ఉత్తరువుల నివ్వాలని, డి.ఇ.ఓ. లు దీనిని అమలు జరిపేటట్లు చూడాలని కోరగా డైరక్టరు టెలిగ్రాముల పంపగలమని హామీ ఇచ్చారు

సెకండరీ పాఠశాలలలోని ఉన్నత తరగతులలో "సీనియర్"లతో నిమిత్తలేకుండా ఒకటవ గ్రేడ్ హిందీ పండితులని యామకం అప్పర్ ప్రైమరి స్కూళ్ళలో రెండవ గ్రేడ్ హిందీ పండితులు నియామకానికి సంబంధించిన ఉత్తరువులనుకూడా త్వరలో పంపగలమని డైరెక్టర్ చెప్పారు.

శ్రీ నృసింహస్వామి భజనమందిరం ఎన్నికలు

సికిందరాబాద్, జూన్ 13

మెట్టుగూడాలోని శ్రీ నృసింహస్వామి భజనమందిరం మాతృక పాలక వర్గం ఎన్నికలు ఈ నెల 19న జరుగుతాయి.

అధిక లాభార్జనను అరికట్టేందుకు యువజనులకు విజ్ఞప్తి

మచ్‌కుండ్ జూన్ 13 (పిటిఐ)

దేశంలో అధిక లాభార్జన బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని అరికట్టడానికి యువకులు దీక్ష వహించాలని అఖిల భారత యువజన కాంగ్రెస్ మహాసభ విజ్ఞప్తి చేసినది.

గత శనివారం నాడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేసిన మహాసభలు నేటితో ముగిసినవి

అవాంఛనీయమైన పారిశ్రామిక దురలవాటుకు యువకులు రూపుమాపాలని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

మధ్యవర్తి పరిష్కారం ద్వారా కరువుభత్యం నిర్ణయం

వాసవదా సూచన

అహమ్మదాబాద్, జూన్ 13 పిటిఐ

ప్రభుత్వం సిబ్బంది కరువుభత్యం నిర్ణయం సమస్యను కేంద్రప్రభుత్వం కేంద్రపై మధ్యవర్తి తీర్పునకు నివేదించాలని భారతీయ రైల్వే సిబ్బంది జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ. ఎస్. ఆర్. వాసవదా నిన్నటిరోజున విజ్ఞప్తి చేశారు.

జీవనవ్యయ మేరకు సిబ్బంది కరువుభత్యం పెంచాలనే విషయం మిక్కిలి ప్రధానమైనదని. దీనిని కొత్త వేతనాల కమిషన్‌కు ఏర్పాటుచేసే పర్యంతం అవరిష్కృతంగా ఉంచకూడదని కూడా ఆయన చెప్పారు.

ఉభయపార్టీలమధ్య అంగీకారం కుదరని విషయంలో ఎంత మేరకు జీవన వ్యయానికి అనుగుణంగా కరువుభత్యం పెంచాలనే సమస్యను మధ్యవర్తి తీర్పునకు నివేదించాలని. కేంద్ర ఆర్థికమంత్రి తనకు హామీని ఇచ్చినట్టు శ్రీ వాసవదా పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటిస్తూ తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వానికి సిబ్బందికి వివాదాభిప్రాయాలు కుదురలేదనే విషయం స్పష్టమైనందువల్ల దీనిని మధ్యవర్తి పరిష్కారానికి పంపాలని ఆయన చెప్పారు.

ఉక్కు కర్మాగారాల సామర్థ్యం పెంపుదలపై ప్రధాని సమాలోచనలు

న్యూఢిల్లీ జూన్ 13 (పి.టి.ఐ)

ప్రభుత్వరంగ పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి మార్గాలపై ప్రధాని జూన్ 14 15 తేదీలలో మూడు కర్మాగారాల మేనేజర్లతో సమాలోచనల జరుపుతారు. ఈ మూడు కర్మాగారాలు భిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలు ఇతర దేశాలలో ఉక్కు తయారీ వ్యయ్యటన్నుకు 750 నుండి 800 రూపాయలైతే మన దేశంలో 1100 రూపాయలు

మహబూబ్‌నగర్‌లో కిరసనాయిల్ సక్రమ పంపిణీకి ఏర్పాట్లు

మహబూబ్‌నగర్, జూన్ 13

లక్ష్యమైన కిరసనాయిల్ ను జిల్లాలోని ప్రజలందరికీ సమానంగా పంపిణీ చేయడానికి ఈ జిల్లా అధికారులు తగు ఏర్పాటు చేశారు. సరుకును సక్రమంగా పంపిణీ చేయడానికి కాయకష్టులా కృషి చేస్తున్నప్పటికీ, అప్పుడప్పుడు, కొన్ని అనివార్య పరిస్థితుల వల్ల ఈ జిల్లాకు సరుకు అలస్యంగా చేరుతూంది

1963 వ సంవత్సరంలో 5880 కె లిట్లర్లు 1964లో 4870 కె. లిట్లర్లు 1965 లో 5786 కె లిటర్లు కిరసనాయిలు ఈ జిల్లాలో వినియోగించబడింది. ఈ యేడు మే నెలకు 1200 కె లిట్లర్ల సరుకు వినియోగించబడింది

విద్యుచ్ఛక్తి సరఫరాను పరిమితం చేయడంవల్ల గ్రామాలలో వ్యవసాయ పనులకు నిమిత్తం పంపు సెట్లకుకూడా కిరసనాయిల్ సరఫరా చేయవలసి వచ్చింది.

నగరంలో 16 వర్ణాంతర వివాహాలు

సికిందరాబాద్ జూన్ 13 (ఎ.ఎన్.ఎస్)

తెలంగాణా చర్మకారుల సంఘం సికిందరాబాద్ అధ్యక్షులు నిన్న సికిందరాబాదు కంటోన్మెంట్ ప్రాంతంలోని లక్ష్మీనగర్ కాలనీలో 16 వర్ణాంతర సామూహిక వివాహాలు జరిగాయి హరిజనులు హరిజనేతర కులాలవధూవరులకు వేదోక్తవిధుల ప్రకారం నిన్న వివాహాలు జరిగాయి ఈ కార్యక్రమాన్ని రెండువేలమందితిలకించారు

రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ టి వి రామారావు హైదరాబాదులో పరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం భోజిరెడ్డి ప్రభృతులు కూడా వీటికి హాజరైనారు శ్రీ అరిగె రామస్వామి వందన సమర్పణ చేశారు.

నాగా శాంతి చర్చలు వాయిదా

కోహిమా, జూన్ 13 (యు. ఎస్. ఐ)

అజ్ఞాత నాగా ప్రతినిధివర్గం నాయకుడు మగాటో సుభాయ్ అస్వస్థత కారణంగా నాగా శాంతి చర్చలు వాయిదా పడుతున్నట్టు నేడు తెలియవచ్చింది. ఈ చర్చలు రేపు పునః ప్రారంభం కావలసి ఉన్నది.

నోటీసు

తూముకుంట గ్రామంలో 188 189 193 194 206. 207, 191 888 361/4 సర్వే నెం బర్లు గల మొత్తం 65.06 గుంటల వైశాల్యం వున్న వ్యవసాయ యోగ్యమైన మెరక భూమిని కొనదానికి శ్రీ యుతులు 1 అమృత్‌లాల్ చాందే 2. శ్రీప్రభుత్ చాందే 3. రజనీ చాందే 4 రమ్మీచాందే 5 సుభాష్ చాందే 6 శ్రీమతి గోదావరి చాందే 7. శ్రీయుతులు వామన్ చాందే 8 నిరంజన్ చాందే 9 అనిల్ చాందే 10 మనోజ్ చాందే 11 కిరణ్ చాందే 12 నితిన్ చాందేగార్లలో వాళ్ళయితు ఒక ఒప్పందంకుదిరి కొంత బయానాకూడా చెల్లించారు. ఎవరికైనా సదరుభూమిపై ఏవైనా హక్కులున్నగాని. ఈ వ్యవహారంపై అభ్యంతరంలేదయినా వున్నగాని, వాటిని ఈ నోటీసు ప్రచురించిన తేదీనుంచి ఒక వారం రోజులలోగా దిగువరుతకం తెలిసిన వారికి తెలియజేయాలి. గడువు తర్వాత వ్యవహారం పూర్తి చేసుకోబడును ఆ తర్వాత వచ్చే అభ్యంతరాలు ఏ మాత్రం చెల్లవు.

(సం) ఎం. రామ్‌మోహన్‌రావు
అడ్వొకేట్
8242 బూరుగుబెట్టబజార్.
10-6-1966 సికిందరాబాద్

(R-6433)

హైదరాబాద్ టెలిఫోన్ డిస్ట్రిక్ట్

టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగాలకు మహిళలనుంచి దరఖాస్తులు తీసుకోబడును. వేతనం స్కేలు రు: 110—4—150—5—175 ఇబి—6—205—7—240 అరుకు తిందబడిన భత్యములు అదనంగా లభిస్తాయి. మొత్తం వున్న ఖాళీలు 88. ఇందులో షెడ్యూల్డు కులపు అభ్యర్థులకు 7 షెడ్యూల్ కాస్ట్ అభ్యర్థులకు 21 రిటాయింపబడినవి.

వయస్సు. అభ్యర్థినులవయస్సు 1-7-1966 నాటికి 18 సంవత్సరాలకు పైన 28 సంవత్సరాలలోపు వుండాలి - షెడ్యూల్డ్ కాస్ట్ షెడ్యూల్ కులపు అభ్యర్థినుల విషయంలోను అభ్యర్థినులకు సూచనలలో వివరించిన కొన్ని తరగతులకు చెందినవారి విషయంలోను గరిష్ఠ వయః పరిమితి డలి చలడును. ఎక్కువ అభ్యర్థినుల పొడుగు అంగుళాలు పేమతోటుకూడా వున్నప్పుడు కనీసం 1-45 మీటర్లు 4-10 అంగుళాలు అర్హతలు: ఏ రాష్ట్ర విశ్వవిద్యాలయపైనాగాని లేక బోర్డు యిచ్చిన సర్టిఫికెట్లు నిర్వహించే మెట్రిక్యులేషన్ లేక దానితో సమానమైన పరీక్షలో వుత్తీర్ణులై వుండాలి. విశ్వవిద్యాలయ గాని బోర్డుగాని నిర్వహించినట్టి వాయ్యర్ సెకండరీ స్కూలు 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైనవారు ఈ ఉద్యోగాలకు అర్హులు కారు

షెడ్యూల్డ్ కాస్ట్ షెడ్యూల్డ్ కులపు అభ్యర్థులకు కేటాయించగా మిగిలిన ఖాళీలలో అర్హతలవున్న అభ్యర్థినులు రెండవ కేటగిరీలో ఎలిమినేషన్ పరీక్షలో వచ్చిన మొత్తంమీద సగటున వచ్చే మార్కులు కాతాధారగాను ఉన్నత విద్యార్హతలకు బోనస్ మార్కులు నిర్ణీత కోడీకరణ మార్కులు కాస్ట్ రీజులో వచ్చే మార్కుల ఆధారగాను మెరిట్ మీద ఎన్నుకోబడుతారు ధరఖాస్తులను పంపవలసిన ఆఖరు తేది 1-7-1966. మాచవరమదర్ ఇన్‌స్పెక్టర్ లనుడిస్ట్రిక్ట్ మేనేజర్ కార్యాలయం టెలిఫోన్స్ హైదరాబాదు 88 దిగువ నామూనాలో ఉచితంగా పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను అవసరమైన సర్టిఫికేట్లనుగాని, సమీపంలో వున్న ఎక్సాయిజ్ మెటు ఎక్సైజ్ కార్యాలయం ద్వారాగాని అభ్యర్థినులు ప్రత్యక్షంగా వుపకార్యాలయం అధికారిద్వారా గాని 1-7-66 తేది నాటికి అందేటట్లు పంపాలి అందవలసిన దరఖాస్తులు పంపుకోబడవు ఆలస్యంగా వచ్చే దరఖాస్తులు ఏ మాత్రం పరిగణింపబడవు

(DA-6,118)/66)

కొత్త తపాలాబిళ్ల

న్యూఢిల్లీ, జూన్ 12 (పి. టి. ఐ)

పంజాబ్ కేసరి మహారాజా రంజిత్ సింగ్ గౌరవార్థం జూన్ 28వ తేదిన ఒక ప్రత్యేక తపాలాబిళ్లను విడుదల చేస్తారు స్వాతంత్ర్యపోరాటపు పంజాబ్ కేసరి బొమ్మ ఉంటుంది.

రష్యాపై అల్బేనియా ఆరోపణ

టోక్యో, జూన్ 18 (ఎ. పి)

అమెరికా సామ్రాజ్యవాదులతో కుమ్మక్కు కలిపి పనిచేసే అవకాశాన్ని రష్యా మాత్రమూ ఒదిలిపెట్టడం లేదని అల్బేనియా ఆరోపించింది.

హైదరాబాద్ అజ్ బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
సనత్‌నగర్, హైదరాబాద్ - 18
నోటీసు

హైదరాబాద్ అజ్ బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, హైదరాబాద్‌కు చెందిన కిరువురు పనివారు వారి పేర్లకు ఎదురుగా పేర్కొన్న తేదీలనుండి కలవుతిమకోకుండా పనిలోకి రావడం మానివేశారని. వారికి ఇందు మూలంగా తెలియజేయడమైనది

కంపెనీ స్టాండింగ్ ఆర్డర్సులోని 19 (ఐ) (ఇ) క్లాజు ప్రకారం ఈ విధంగా వీరు రాకపోవడం, కలవుతిమకోకుండా వరుసగా ఏడు పనిరోజులు గైర్ హాజరయినట్లుగా పరిగణింపబడుతుంది.

సంజాయిషీ మెమోలు ఈ పనివారి చిరునామాకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపడం జరిగి ది కాని అవి వారికి అందజేయలేక పోయిన కారణంగా తపాలా అధికార్లు వాపసు పంపారు.

పేరుకు ఎదురుగా ప్రకాశిత తేదీలలోను సమయాలలోను ఫ్యాక్టరీ లేబర్ ఆఫీసులో విచారణ జరుగుతుంది ఆయా రోజులలోను, సమయాలలోను పనివారు హాజరు కావాలని తెలియజేయడమైనది.

విచారణ సమయంలో తమకు సహాయంగా వుండటానికి తమతో పని చేసే ఇతర పనివారి నెవరినైనా వారి తిరు తీమకుతావచ్చును. ఈ పేరానికి మద్దతుగా వుండే సాక్షులను ప్రశ్నపరీక్షచేసే అధికారం వీరికివుంది: తమ రక్షణార్థం ఏ సాక్ష్యాన్నయినా దస్తావేజు రూపంలోగాని ఓరల్ గాగాని తెచ్చుకొనవచ్చును, తమకు సాక్షులెవరైనా వుంటే వారిని కూడా తెచ్చుకోవచ్చును.

నిర్ణీత రోజున సమయంలోను వీరు విచారణకు హాజరు కానిపక్షంలో, వారి పరోక్షంలో విచారణ జరుగుతుంది

పని. వారి పేరు	టి. నెం.	కలవు తిమకోకుండా పనిలోకి రావడం మానివేసిన తేది	విచారణ జరిగే తేది, సమయం
1. గండయ్య	988	16-4-66	24-6-66 ఉ. 11-00
2. రామ్‌చందర్	1159	13-2-66	24-6-66 మ 12-00
3. చక్రపాణయ్య	1152	4-2-66	24-6-66 మ. 1-00
4. రాజయ్య	1725	4-4-66	24-6-66 మ. 2-00

నేడే చూడండి ! నేడే చూడండి !!

అన్నపూర్ణా పిక్చర్స్ వారి

చదువుకొన్న అమ్మాయిలు

నిర్మాత, దర్శకత్వం: సంగీతం:

మధుసూదనరావు.వి. ఏ. అడుర్తి సుబ్బారావు ఎస్. రాజేశ్వరరావు

నటీనటులు: రాజేశ్వరరావు, కృష్ణకుమారి, పద్మిని, గుమ్మడి, రేలంగి, పద్మనాభం, రోజారమణి, ఇ. వి. సరోజ

కమల్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—నవయుగ—

వివాహాలకు-తదితర సందర్భాలన్నిటికీ

అందమైన కొత్త

చీరలు

మా వద్ద లభించును

ఫ్యాషన్స్

పార్క్‌లేన్, ఫోన్: 72258 సికింద్రాబాద్

నేడే చూడండి



Printed by K. R Pattabhiram B A.for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editro & Publisher: K. R. Nandagopal L.M.E E. Editor: Gora Sastry.

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సరఫరా వార్తల ఖండన

మాస్కో, జూన్, 13 (పి.టి ఐ)

పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినట్లు పాకిస్తాను పత్రికలు ప్రచురించిన వార్తలలో యథార్థంలేదని సోవియట్ వర్గాల వారు చెప్పారు.

ఆ వార్తల గురించి సోవియట్ వర్గాలతో ప్రస్తావించగా వాటికి ఎట్టి ఆధారం లేదని వారు అన్నారు.

ఢాకా సమీపంలో పరదల్లో మునిగి పదిమంది మృతి

ఢాకా, జూన్, 18 రాయిటర్

ఇక్కడికి 140 మైళ్ళ దూరాన ఉన్న సిల్హెట్ పట్టణంలో వివరీత వర్షాల వల్ల పొంగి పొర్లుతున్న నదులు ఉప్పొంగి పరదలు వచ్చిన కారణంగా పదిమంది మునిగి పోయారు. పారజీవనం చాలా వరకు స్తంభించి పోయింది.

ఐదువందల మంది నిత్తమ తమ గృహాలనుండి ఖాళీ చేయించారు. పంటలు కొట్టుకు పోయాయి. రోడ్లకు గండు పడ్డాయి కమ్యూనికేషన్లు తెగి పోయాయి

సిక్కిమ్‌లో అధిక వర్షాలు పరదలు

గాంగ్టాక్, జూన్ 13 (పి టి ఐ)

సిక్కిమ్‌లో అధికవర్షాలు పరదల పలికింగా ఇతర ప్రాంతాలలో రాకపోకల సౌకర్యం స్తంభించింది.

వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే మరోవారం రోజులలో వార్తా రవాణా సౌకర్యాలను పునరుద్ధరించవచ్చునని ఇంజనీర్లు చెబుతున్నారు.

గాంగ్టాక్ సిలిగురి రహదారిమార్గంలో ఐదుచోట్ల గండు పడ్డాయి. పరదల్లో కొన్ని వంతెనలు కొట్టుకుపోయాయి.

ఇస్లామి కూటమి ఏర్పాటుకు సోమాలి వ్యతిరేకత

కరాచీ, జూన్ 18 రాయిటర్

ముస్లిమ్ రాజ్యాల శిఖరాగ్ర సభ ఏర్పాటు ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తం త్వరలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చని సోమాలి విదేశాంగమంత్రి అహ్మద్ యూసుఫుద్దీలా గత రాత్రి ఇక్కడ చెప్పారు.

ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సమస్యలను గురించి చర్చించడానికి ముస్లిమ్ రాజ్యాల శిఖరాగ్ర సభలో తమ దేశం హాజరవుతుందనియు తైనికకూటముల ఏర్పాటుకు మాత్రం తాము వ్యతిరేకమనీ సోమాలి విదేశాంగమంత్రి చెప్పారు.

సమావేశం ఎక్కడ సమావేశమయేది అయిన చెప్పలేనుకానీ జెడ్డాలో సమావేశం కావచ్చని ఇక్కడ భావిస్తున్నారు.

సోమాలి విదేశాంగ మంత్రి ప్రస్తుతం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్నారు.

పాకిస్తాన్ దత్తంచేసిన ప్రాంతంలో సైనికుల ప్రజల ప్రతిఘటన

న్యూఢిల్లీ, జూన్ 18 (యు. ఎన్. ఐ)

పాకిస్తాన్ సైనికులు దత్తం చేసిన హుంజా ప్రాంతాలను ఆక్రమించుకోవడానికి ఇటీవల సైనా సైనిక దళాలు తరలిరావడం ప్రారంభించగా స్థానిక ప్రజలు ప్రతిఘటించారని ఆకాశవాణి తెలియజేసింది.

హుంజాలోనిరళ్ళామ్, తగ్‌డమ్‌బాష్ జిల్లాలను సైనా ఆక్రమించడంవల్ల ఈ ప్రజలు హుంజామీర్‌కు (నాయకునికి) నిరసన తెలియజేశారు.

ఆక్రమణగా ఆక్రమించుకొన్న కాశ్మీర్ భాగాన్ని చైనాకు 'దత్తం' చేయడానికి పాకిస్తాన్‌కు అధికారంలేదని ఈమీర్ పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలియజేశారు.

చైనాతో సరిహద్దు ఒప్పందం పేరిట హుంజాతోసహా విస్తృతమైన భారత భూభాగాన్ని పాకిస్తాన్ చైనాకుదత్తం చేసింది. ఈ ఒప్పందాన్ని భారతదేశం అమోదించక పోవడమేగాక దీని పట్ల తీవ్ర నిరసనను కూడా తెలియజేసింది.

తమ ఒప్పందం చెల్లనేరదన్న హుంజా నాయకున్ని పాకిస్తాన్ అధికారులుభయపెట్టారనీ, ఈవిషయమై ఒత్తిడి చేయడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని బెదరించారనీ ఆకాశవాణి తెలియ జేసింది.

ఈ లోగా, తమ మాతృభూమినుండి చైనీయులను శత్రు మీవేయక పోతే సాయుధ చర్యకు పూనుకొంటామని అగాఖాన్ అనుయాయులైన గుగోల్స్ అనే కొండజాతి ప్రజలు హెచ్చరించారు.

బొంబాయి రైలు ప్రమాదం

(1వ పేజీ తరువాయి)

బాలకు తమ సంతాపం అందజేయవలసినదిగా ఆయన కోరారు.

ప్రమాదంలో మరణించిన వారి బంధువులకు తన తరపున వ్యయంగా సంతాపం తెలియచేయవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మహారాష్ట్ర గవర్నర్‌కు ఒక సందేశం పంపించారు.

ఉప రాష్ట్రపతి జాకీర్ హుసేన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వాయక్‌కు ఒక సంతాప సందేశం పంపించారు.

పాటిల్ పరామర్శ

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశానికి హాజరుకావడానికై చేటి ఉదయం బొంబాయినుండి ఢిల్లీ వెళ్ళిన రైల్వేశాఖ మంత్రి శ్రీ పాటిల్ తన కార్యక్రమాలను రద్దుచేసుకొని బొంబాయి తిరిగి వచ్చారు.

ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారిని, ప్రమాదంలో మరణించిన వారి బంధువులను శ్రీ పాటిల్ పరామర్శించి. తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన సమాదరం జరిగిన ప్రదేశానికికూడా వెళ్ళివచ్చారు.

పాటిల్ రాజీనామాచేయాలి

ప్రస్తుతం హైదరాబాద్‌లో సమావేశమౌతున్న భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి, రైల్వేశాఖ మంత్రి శ్రీ పాటిల్ రాజీనామా చేయాలనికోరినది

రైల్వేశాఖ ఉన్నతఉద్యోగుల కార్యదక్షతారహిత ప్రవర్తన అసమర్థతవల్ల రైల్వేలు మృత్యుబ్యారాలుగా పరిణమిస్తున్నవని. స్వాతంత్ర్య లాల్ బహాదుర్ మాగ్గాన్ని అనుసరించి ప్రమాదానికిబాధ్యతను స్వీకరించి శ్రీ పాటిల్ రాజీనామా చేయాలని పార్టీ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

మరణించిన వారికి కుటుంబాలకు సంతాపం తెలియచేసినది.

హిరేన్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఉంటే తమ ఆదరవు ఆహార నిల్వలకు ప్రమాదం ఆహారవ్యవసాయ సంస్థ అప్పగించాలని అమెరికా ఆహార సరఫరా వెనుక రాజకీయ ఉద్దేశ్యాలుఉన్నాయని శ్రీ ముఖర్జీ అన్నారు

పి. యల్. 480 సరఫరాలకుగాను అమెరికాకు చెల్లించవలసిన డబ్బు 1400 కోట్లకు చేరుకున్నదని ఈడబ్బును అమెరికా మన దేశంలో వివిధంగాఖర్చు చేయాలన్న విషయంలో మనప్రభుత్వానికి శాసించే అధికారం లేదని ఆయన వివరించారు.

రూపాయి విలువను తగ్గించడంవల్ల కలిగే పరిణామాలను వివరిస్తూ మన దేశానికి సహాయం చేయాలన్న తలంపుతో రూపాయలలో తిరిగి చెల్లింపులకు అంగీకరించిన సోషలిస్టు దేశాలను శిక్షించినట్లే అయిందని శ్రీముఖర్జీ అన్నారు

వార్సా మెట్టు సమావేశం ముగిసిన తర్వాత నిర్ణయాన్ని ప్రకటించడం చూస్తే తాము చేస్తున్నపని సైనికంగా సమర్థనీయంకాదన్న అభిప్రాయం ప్రభుత్వానికి ఉన్నట్లు ప్రజలకు అనుమానం కల్పించింది. బుధవారం వాడు (అంటే మర్నాడు)కూడ నౌక ఉత్తర దిక్కునుండిదక్షిణదిక్కుగాపయనించిన వెళ్లుతుండడం ప్రజల కంటపడింది. చేపలు పట్టడానికి సముద్రంలోకి వెళ్ళిన జెట్టీలు ఈదృశ్యాన్ని చూచారని వార్త పేర్కొన్నది. ఈ విషయాన్ని స్థానిక పోలీసు అధికారులుఉన్నతఅధికారులకుతెలిపారు.

వార్సా కూటమిలోని నాలుగు రాజ్యాల రక్షణ మంత్రుల సమావేశం

మాస్కో, జూన్ 18 (రాయిటర్)

వార్సా కూటమి భవితవ్యంపై మాస్కోలో వాదోపవాదాలు జరుగుతున్నట్టు ఒక పక్కన వార్తలు వస్తున్న తరుణంలో సోవియట్ యూనియన్, పోలండ్, చెకోస్లవేకియా, తూర్పు జర్మనీ దేశాల రక్షణమంత్రులు నిన్న ఇక్కడ సమావేశమైనారు.

ఈ రక్షణమంత్రుల సమావేశం గురించి ముందు ఎట్టి ప్రకటన వెలువడ లేదు. బుఖారెస్ట్‌లో జరపదలచిన వార్సా కూటమి రాజ్యాల శిఖరాగ్ర సభకు బహుశా ఇక్కడే పర్యాటు చేయవచ్చనే ఊహాగానాలు ఈ సమావేశం వల్ల కొంత బలపడ్డాయి.

పాకిస్తాన్‌తో శాంతి పునరుద్ధరణకు మలేసియా సుముఖత

కౌలాలంపూర్, జూన్ 18 రాయిటర్

మలేసియాతో శాంతి సంబంధాల కోసం పాకిస్తాన్ ఇంతవరకు ఎట్టి ప్రయత్నాలూ చేయలేదని మలేసియా విదేశాంగశాఖ ప్రధాన ప్రతినిధి నిన్న ప్రకటించారు.

తూర్పు పాకిస్తాన్ పట్టణాలలో సైనికుల గస్తీ

కలకత్తా, జూన్ 18 పిటిఐ

తూర్పుపాకిస్తాన్ స్వాతంత్ర్య ప్రతిపత్తికల రాష్ట్రంగా జీయాలనికోరుతూ గత వారం ఆందోళన జరిపిన దృష్ట్యా ఎట్టి సంఘటన జరగకుండా చూడడానికి తూర్పు పాకిస్తాన్‌లోని వారావు అన్ని జిల్లాకేంద్రాలలోనూ సైనికుల గస్తీ తిరుగుతున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

గతకొద్దిరోజులలో ఎక్కడా పెద్దగా సంఘటనలు జరగలేదు అయినప్పటికీ స్వాతంత్ర్య ప్రతిపత్తి కోరే వారిని అధిక సంఖ్యలో అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది.

ఆకాశవాణి

బుధవారం 15-6-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-00 సంగీతమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-46 సూక్తిముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఎమ్. సీతారామానుజాచారి 7-45 జి. వి. (శ్రీరాములు) సితార్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 మదుమూధన్ భాషా ఖయాల్ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము [విజయవాడ నుండి కిలె] 1-00 మహిళా సమాజం శ్రీలకార్యక్రమము 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 చిత్రవధ్నే 1-50 తెలుగులోవార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 ప్రసార సమాప్తి.

5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) హైదరాబాద్, కడపలు మాత్రమే 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 పశుశాస్త్రం 6-30 వ్యవసాయిక సమయాలు (విజయవాడ నుండి కిలె) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7-30 చిత్రసీమ 7-45 బాలచంద్రకజరుగుతున్న సంఘటనలు ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-00 నాటిక (విజయవాడ నుండి కిలె) 8-30 లలిత సంగీత 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 జి.వి. శ్రీరాములు: సితార్ 10-00 నవరస ఉర్దూలో కార్యక్రమము 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోసై)

సా: 5-30 నుండి రా: 10-35 వరకు శనివారములు మాత్రము

సా: 5-30 నుండి 11-05

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా: 5-30 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ 6-00 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

9-00 హైదరాబాదు ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వాద్యసంగీతం 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 ఎమ్. సీతారామానుజాచారి 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, కులోదయం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి కిలె) 6-40 ఆంగ్లములో వార్తలు 6-46 సూక్తిముక్తావళి 6-50 వాద్యసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వలె 7-45 హిందీపాఠం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాదు వలె 9-00 ప్రసారసమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళా సమాజంహైదరాబాద్ నుండి కిలె) 1-30ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, పద్యపఠనము (హైదరాబాదునుండి కిలె) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయవార్తలు 6-25 పశుశాస్త్రం 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 7-30 వేణు వాద్యకవిత 8-00 ఒకరాత్రి నాటిక 8-30 చిత్ర తరంగిణి- ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-45 అమృత వర్షిణి 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 జనగణమన ప్రసార సమాప్తి.

రుణ రూపంలో ఇచ్చే స్కాలర్ షిప్పుల సంఖ్య తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 13 (పి. టి ఐ)

రుణరూపంగా ఇచ్చే స్కాలరుషిప్పుల సంఖ్యను, పరిమిత నిధుల దృష్ట్యా 1966-67వ సంవత్సరానికి 18 500 లకు తగ్గిస్తారు. క్రిందటి సంవత్సరం 26,500 స్కాలర్ షిప్పులు ఇచ్చారు

ఈ వ్యవహారాల పరిశీలనా శాఖలో ప్రవేశ పెట్టిన అభివృద్ధి కార్యక్రమాల పాలసీ దృష్ట్యా, క్రిందటి సంవత్సరం స్కాలరు షిప్పుల పూర్తికోటా 21 500 వినియోగించారు.

1966-67 వ సంవత్సరంలో ప్రవేశ పెట్టిన అర్హత కార్డుల పద్ధతి దృష్ట్యా, ఎన్నికైన అభ్యర్థుల రిజిస్ట్రేషన్ అడ్మిషన్, వేతనాలు చెల్లించ వలసిన అవసరం లేకుండా, ఆయా విద్యా సంస్థలలో ప్రవేశించ వచ్చును.

రుణాల రూపంలో ఇచ్చే స్కాలరుషిప్పులపథకం 1963-64వ సంవత్సరంలో ప్రవేశ పెట్టబడింది. మెట్రిక్ పరీక్షానంతర విద్యను అభ్యసించే సందర్భంలో పేద విద్యార్థులకు వడ్డీ లేకుండా రుణాల రూపంలో స్కాలర్ షిప్పులు ఇచ్చే అవకాశం ఈ పథకంవల్ల ఏర్పడింది.

రైతు అభ్యంతరంపై బెదురారీలో సర్వే నిలుపుదల

కలకత్తా, జూన్ 18 పిటిఐ

బెదురారి ప్రాంతంలో జరుగుతున్న భారత-పాకిస్తాన్ ఉమ్మడి సర్వే ఒక గ్రామస్థుని అభ్యంతరం కారణంగా నిన్న మధ్యాహ్నం నిలిచిపోయింది.

సర్వే పనివల్ల తన పొలానికి నష్టం వాటిలుతున్నది కాబట్టి తగు పరిహారం ఇవ్వగలమని వాగ్దానపూర్వకంగా హామీ ఇస్తేగాని సర్వే జరుగనివ్వనని ఆ రైతు తన అభ్యంతరంలో పేర్కొన్నారు.

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీకు చిన్న తన ములో చెడుగాతిరిగినను లేకవయస్సుదాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తినుకొనుటవలన రోగము నయముకాక విసుగు చెందిన యెడల ఈ దినమే వాయ్యాతిగాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిస్టర్డు షిక్స్ స్పెషలిస్టు చాలా విధములైన గుప్త రోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు.

వరములయొక్క బలహీనతకు ముందువలె చేకాళ విద్యుత్ శక్తి యంత్రములవలన కూడా కాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము: ఉ 8 గంటనుండి 1 గం: సా: 4 గం: నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీస్ సమీపమున

సికిందరాబాద్

ఎ. బి. ట్యుటోరియల్ కాలేజి

మెహర్ మంజిల్, ట్రూప్‌బజార్, హైదరాబాదు.

ఆంధ్ర మెట్రిక్'67

అర్హతలు:- 15 సం:లకు పై బడిన బాలబాలికలకు ఎట్టి విద్యా యోగ్యతలు లేకున్నను ప్రవేశమున్నది.

మీడియం:- తెలుగు - ఇంగ్లీషు - ఉర్దు - హిందీ

కోర్సు:- 5 సబ్జక్టు (3 కంపల్సరీ-2 ఆప్షనల్సు).

కంపల్సరీ:- 1 ఇంగ్లీషు 2. మాతృభాష 3 లెక్కలు.

ఆప్షనల్సు:- A. చరిత్ర-సివిక్సు-లెక్కలు

B. లెక్కలు-సైన్సు-కెమిస్ట్రీ-సైకాలజీ

ఉస్మానియా మెట్రిక్'67

అర్హతలు:- బాలురు 81 అక్టోబరు 66 బాలికలు 17 సం:లు పూర్తిచేసి 8వ తరగతి పాసు సర్టిఫికెట్టు పొంది యుండవలెను. బాలికలకు ఎట్టి విద్యాయోగ్యతలు అవసరము లేదు కాని 15సం: వయస్సు వుండవలెను.

మీడియం:- ఇంగ్లీషు మాత్రమే

కోర్సు:- 5 సబ్జక్టు:- (1) ఇంగ్లీషు (2) లెక్కలు (3) తెలుగు లేక హిందీ లేక ఉర్దు (4) సామాన్య శాస్త్రము లేక బాలికలకు డోమెస్టిక్ సైన్సు (5) చరిత్ర భూగోళము.

మోసపోకుడు - ముఖ్యసూచన:-

మధ్యప్రదేశ్ రాష్ట్రమునకు బయట నివసించు విద్యార్థులకు మధ్యప్రదేశ్ హైయర్ సెకండరీ (అనగా పి. యు. సి.) చదువుట కిప్పుడు వీలులేదు. మా ఇన్‌స్టిట్యూట్ మొట్ట మొదటి సారిగా చాలామంది విద్యార్థులను తెలుగు మీడియం క్రింద మార్చి 66 పరీక్షకు పంపినది. మధ్యప్రదేశ్ రాష్ట్రములో 2 సంవత్సరముల కాలము నివసించియున్నట్టి విద్యార్థులు మాత్రమే మార్చి 67 పరీక్షకు అర్హులు. ఈ విషయము గమనింపవలెను. తెలుగు మీడియం విద్యార్థులు కాలవ్యయము చేయక వెంటనే ఆంధ్రమెట్రిక్ లో చేరండి.

ఏ యోగ్యత లేనివారు ఒక సంవత్సరము లోపల ఆంధ్రమెట్రిక్ పరీక్ష యిచ్చి ఉద్యోగాదులకు తగిన అర్హత సంపాదింప వచ్చును. త్వరపడుడు.

తరగతులు:- ఉదయం — సాయంత్రం

పోస్టలు ట్యూషను:- జిల్లాలలో గ్రామాలలో వుండువారికి పోస్టలు ఆపిలియేషను అవకాశములున్నది.

అలసింపక అడ్మిషను పొంది అవకాశమును సద్వినియోగము చేసికొనుడు.

ఇతర వివరములకు - 1 రూపాయి మనియార్డరు ద్వారా పంపవచ్చును. లేదా ప్రిన్సిపాలు గారిని నేరుగా చూడవచ్చును.

ఎమ్. ఎ. జానీక్. ఎమ్ కామ్ యల్. యల్. బి.
(ఉస్మానియా) యఫ్. సి బి.ఐ (లండన్)
ప్రిన్సిపాలు.

(B.A.P.)

కెంప్‌వారి తామర మందు

చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28